APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 60 | జూలై 22 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## అప్రమత్తంగా ఉండండి.. అమెరికా పౌరులకు విదేశాంగ శాఖ హెచ్చరిక..

పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్త పరిస్థితులు తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ పౌరులకు 'వరల్డ్‌వైడ్ కాషన్' పేరుతో భద్రతా హెచ్చరిక జారీ చేసింది. అమెరికన్లు విదేశాల్లో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించింది. అవసరం లేని ప్రయాణాలను నివారించాలని, జనసమ్మర్ధ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, స్థానిక వార్తలు, భద్రతా హెచ్చరికలను నిరంతరం గమనించాలని, సమీపంలోని అమెరికా రాయబార కార్యాలయం లేదా కాన్సులేట్ సూచనలను అనుసరించాలని, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించింది

## ఢిల్లీలో అగ్నిప్రమాదం... ముగ్గురి మృతి

ఢిల్లీ : ఢిల్లీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బీకేదత్ కాలనీలోని ఓ నివాస గృహంలో ఈరోజు(మంగళవారం) అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే ఇంట్లో చిక్కుకున్న మహిళ, ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అగ్నిప్రమాదం ఎలా జరిగింది, షార్ట్ సర్క్యూట్ కారణమా.? లేదా ఇతర కారణాలున్నాయా.? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన సమయంలో ఇంట్లో మరెవరైనా ఉన్నారా.? అనే విషయాన్ని కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ దుర్ఘటనపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఉప ముఖ్యమంత్రి... అక్కడ నుంచే డ్యూటీలోకి



జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకోవాలనుకోవడం లేదు అని అంటున్నారు. ఆయనకు గత వారం ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో కుడి భుజానికి ఆపరేషన్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఆయన హైదరాబాద్ లోని తన నివాసానికి చేరుకున్నారు. అక్కడ కొన్ని రోజులు రెస్ట్ తీసుకున్న ఆయన ఇంకా విశ్రాంతి అవసరం అని వైద్యులు సూచిస్తున్నా కూడా ఉప ముఖ్యమంత్రిగా తన బాధ్యతలను నెరవేర్చేందుకే నిర్ణయించుకున్నారు. దాంతో పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచే విధి నిర్వహణకు సిద్ధపడుతున్నారు అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉంటే డాక్టర్లు ఇచ్చిన సలహా సూచనలతో పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి పర్యటనలకు మాత్రం ఇంకా దూరంగా ఉండాలని చూస్తున్నారు. ఆయన కనీసంగా రెండు వారాల పాటు అయినా బయట పర్యటనలు పెట్టుకోరని అంటున్నరు. అదే సమయంలో తన అధికారిక విధులను మాత్రం మంగళగిరి క్యాంప్ ఆఫీసు నుంచే చేపడతారు అని అంటున్నారు. అంతే కాదు ఇక మీదట క్యాంప్ ఆఫీస్ నుంచే అధికారిక కార్యక్రమాలకు అందుబాటులోకి రావాలని కూడా పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. దీంతో తమ అధికారిక కార్యక్రమాలకు ఇబ్బంది కలగకుండా మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం నుంచి విధులు నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇక పవన్ కళ్యాణ్ పర్యటనలు ప్రస్తుతం పెండింగులో పడ్డాయి. ముందుగా అనుకున్న విధంగా అయితే ఆయన పిఠాపురం, పార్వతీపురం మన్యం జిల్లాలోని పెదపెంకి గ్రామం, రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ల సందర్శనకు వెళ్ళాల్సి ఉంది. వాటి కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని కార్యాలయ సిబ్బందికి మొదట పవన్ సూచనలు ఇచ్చారు. అయితే క్షేత్ర స్థాయి పర్యటనల సందర్భంగా జనసమూహం మధ్యకు వెళ్లిన సందర్భంలో శస్త్ర చికిత్స చేసిన భుజానికి ఏ మాత్రం అసౌకర్యం కలిగినా గాయం తిరగబెడుతుందని వైద్యులు హెచ్చరించినట్లుగా చెబుతున్నారు. దాంతో అలాంటి పరిస్థితి ఏర్పడితే మరోమారు సరిచేయడం కూడా క్లిష్టతరమవుతుందని వైద్యులు స్పష్టం చేసినట్లుగా అంటున్నారు. అంతే కాదు దీని వల్ల ఎడమ భుజానికి కూడా ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. అందుకే పవన్ తన క్షేత్ర స్థాయి పర్యటనలకు మరింతకాలం విరామం ఇవ్వాలని భావిస్తున్నారు. మొత్తానికి చూస్తే పవన్ కళ్యాణ్ మంగళగిరి నుంచే అంతా మానిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. ఏది ఏమైనా పవన్ కుడి భుజం ఆపరేషన్ చేయించుకుని తిరిగి క్యాంప్ ఆఫీసుకు రావాలనుకోవడంతో అక్కడ అంతా ఉత్సాహపూరితమైన వాతావరణం నెలకొంది. పవన్ ఆపరేషన్ సక్సెస్ కావడం పట్ల జనసైనికులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారు

## విద్యార్థులపై దాడి అమానుషం: రాహుల్ గాంధీ




ఢిల్లీలో సీజేపీ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యను కాంగ్రెస్ అగ్రనాయకుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. పోలీసుల లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగంలో గాయపడిన విద్యార్థులను రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కలిసి పరామర్శించనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య గురించి ప్రధాని మోదీ ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. విద్యార్థులపై జరిగిన ఘటనకు ప్రధాని క్షమాపణ చెప్పాలని, ఇలాంటి చర్యలు వెంటనే ఆగాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఈ ఘటనపై అత్యవసర చర్చ నిర్వహించాలని కోరారు. పోలీసు చర్యలో గాయపడిన విద్యార్థులు చికిత్స పొందుతున్న రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వెళ్లి వారిని పరామర్శించనున్నారు. విద్యార్థుల గొంతును అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించబోదని రాహుల్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, పరీక్షల వ్యవస్థలో నెలకొన్న సంక్షోభం, పోలీసు చర్యపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సీజేపీ మార్చ్ సందర్భంగా వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జి, టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో 100 మందికి పైగా పోలీసులు, 60 మందికి పైగా నిరసనకారులు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

# మూడేళ్లయినా.. నో 'కేవైసీ'!



సంగారెడ్డి: నిజమైన లబ్ధిదారులకే రేషన్ అందేలా చూడటం కోసం రేషన్‌కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్డులోని సభ్యులందరూ రేషన్ దుకాణానికి వెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించింది. కానీ, ఈ ప్రక్రియ నత్తనడకన కొనసాగుతోంది. రేషన్‌కార్డులో సభ్యులకు అన్నపూర్ణ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 10 కిలోల చొప్పున, అంత్యోదయ కార్డుదారులకు ఒక్కో యూనిట్‌కు 35 కిలోలు, ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తుంది. అయితే, కార్డుల్లో సభ్యులుగా ఉన్నవారు చనిపోయినా వారి పేర్లు కార్డులో కొనసాగుతున్నాయి. వారికి పేరిట కుటుంబ సభ్యులు రేషన్ కోటా తీసుకుంటున్నారు. ఇలాంటి వారిని గుర్తించి తొలగించేందుకు ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. ఈమేరకు లబ్ధిదారులు రేషన్ దుకాణానికి వెళ్లి ఈ పాస్ మిషన్‌లో వేలి ముద్ర వేయడం ద్వారా కేవైసీ నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ, రేషన్‌కారు లబ్ధిదారులు ఈ-కేవైసీ చేసుకోవడంలో నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. మూడేళ్లలో పలుమార్లు గడువు పొడిగించినా ఇంకా వందశాతం పూర్తికాలేదు. తాజాగా ఈ నెల 31 వరకు ప్రభుత్వం పొడగించింది. అప్పటికీ ఈ-కేవైసీ పూర్తిచేయకపోతే లబ్ధిదారులకు రేషన్ నిలిచిపోయే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 15,08,162 మంది రేషన్‌కార్డు లబ్ధిదారులు ఉండగా ఇప్పటివరకు 11,66,189 మంది (77.33 శాతం) ఈ-కేవైసీ నమోదు చేసుకున్నారు. ఇంకా ఇంకా 3,41,973 మంది ఈ-కేవైసీ చేసుకోలేదు. మెదక్ జిల్లాలో రేషన్ ఈకేవైసీ 80.03 శాతం పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 2,41,832 కార్డులు... 7,90,304 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ చేసుకున్నవారు 6,32,457 మంది, ఇంకా 1,57,847 మంది కేవైసీ పూర్తిచేయలేదు. కొన్నిచోట్ల మృతిచెందిన వారి పేరిట ప్రతీ నెల ఉచితంగా రేషన్ తీసుకుంటున్నారు. ఎవరైతే ఈ-కేవైసీ నమోదు చేసుకోరో వారి కోటాను నిలిపివేయనున్నారు. సంగారెడ్డి: తెల్లరేషన్‌కార్డు లబ్ధిదారులకు మరోసారి మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఈమేరకు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులకు ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. సంగారెడ్డి జిల్లాలో 4,47,375 తెల్ల రేషన్ కార్డులు ఉండగా, 15,08,162 మందికి ప్రతీ నెల సుమారు 9,542 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 2,41,832 తెల్లకార్డుల్లో 7,90,304 లబ్ధిదారులకు 4వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఇస్తున్నారు. ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల బియ్యం... ఒకేసారి ఆగస్టులో ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత వేసవిలోనూ మూడు నెలల రేషన్ ఒకేసారి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో లబ్ధిదారులు ప్రతీనెల రేషన్ దుకాణాల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం తప్పనుంది. కానీ, మూడు నెలలకు సంబంధించిన బియ్యం కోటాను ఒకేసరి ఇవ్వడంతో రేషన్‌దుకాణాల్లో స్థలం లేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## అస్సాంలో భారీ వర్షాలు, వరదలు.. 10 మంది మృతి..

గౌహతి: అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. భారీ వానల కారణంగా ఇప్పటివరకు 10 మంది మృతిచెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. వర్షాలకు అస్సాం రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో 794 గ్రామాలు ప్రభావితమయ్యాయి. శివసాగర్, చరైడియో, జోర్హాట్, దిబ్రూఘర్, సోనిత్‌పూర్, బిస్వనాథ్, గోలాఘాట్, ధేమాజీ, తిన్‌సుకియా, నాగావ్, కర్బీ అంగ్లాంగ్, కాచర్, ఉదల్‌గురి, చిరాంగ్, కమ్‌రూప్, కమ్‌రూప్ (మెట్రో) జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఆయా జిల్లాల్లో మొత్తం 3.62 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. అధికారులు 101 సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పిస్తున్నారు.

# అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధమే

## ఇరాన్ అధ్యక్షుడి సంచలన వ్యాఖ్యలు

అమెరికా-ఇరాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి మళ్లీ వేడెక్కింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశం ప్రస్తుతం అమెరికాతో పూర్తి స్థాయి యుద్ధం చేస్తోందని ప్రకటించారు. ప్రస్తుతం కేవలం సైనిక పరంగానే కాకుండా ఆర్థిక రంగంలో కూడా తీవ్ర పోరాటం కొనసాగుతోందని, ప్రజల జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వానికి అత్యంత కీలక బాధ్యతగా మారిందని ఆయన పేర్కొన్నారు. దేశం యుద్ధ పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజల దైనందిన జీవితం దెబ్బతినకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పెజెష్కియన్ అన్నారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ప్రజల జీవన ప్రమాణాలను కాపాడడం ప్రస్తుతం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇరాన్ వ్యాప్తంగా అమెరికా దాడులు చేస్తోందని, ఆ పరిణామాలను దేశ ప్రజలు అంగీకరించాలని కోరారు. ఇటీవల కొద్ది రోజులుగా అమెరికా-ఇరాన్ మధ్య వైమానిక దాడులు కొనసాగుతున్నాయి హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో ప్రపంచ చమురు సరఫరాపై కూడా ప్రభావం పడుతోంది. అయితే యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, ఉద్రిక్తతలను తగ్గించేందుకు పలు దేశాలు దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. కానీ, ఇరు దేశాలు తమ తమ వైఖరిని మార్చుకోకపోవడంతో పరిసితి ఇంకా అనిశ్చితంగానే ఉంది.



# కాపుల భారీ సభ,

## రిజర్వేషన్లు - కీలక మలుపు..!!



ఏపీలో కాపు సామాజిక వర్గం కేంద్రంగా కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం వైసీపీ కాపు నేతలు సమావేశం నిర్వహించారు. ఇప్పుడు విజయవాడ కేంద్రంగా కాపు సభ నిర్వహణకు టీడీపీ నేతలు సమాయత్తం అవుతున్నారు. ముద్రగడ సంస్మరణ సభ వేళ కాపు నేతలు తమ భవిష్యత్ కార్యాచరణ పైన చర్చించారు. కాపుల ఐక్యత.. హక్కులు.. రిజర్వేషన్ల పైన కలిసి కట్టుగా పోరాటం చేయాలని డిసైడ్ అయ్యారు. బోండా ఉమా నిర్వహించే సభకు తాను హాజరవుతానని వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రకటించారు. ఏపీలో ఇప్పుడు మరో కాపు రాజకీయం కాక రేపుతోంది. కొద్ది రోజుల క్రితం వైసీపీ కాపు నేతలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ముద్రగడ పద్మనాభం మరణంతో ఆయన సంస్మరణ సభ వేళ పార్టీలకు అతీతంగా కాపు నేతలు రాజమండ్రిలో జరిగిన సభలో పాల్గొన్నారు. ముద్రగడ ఆశయాల సాధన కోసం కలిసి కట్టుగా పని చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో విజయవాడలోనూ ఇలాంటి సమావేశమే నిర్వహించారు. కాపుల ఐక్యతను చాటేలా విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కాపు సంఘాల నాయకులు నిర్ణయించారు. కాపులంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే బోండా ఉమా పేర్కొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ముద్రగడ పద్మనాభం భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని ప్రకటించారు. కాపు సమాజం భవిష్యత్ కార్యాచరణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు విజయవాడలో సభ నిర్వహణకు నిర్ణయం కాగా, వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కీలక వ్యాఖ్యలు చేసారు. బోండా ఉమా మీటింగ్ కి కచ్చితంగా వెళ్తానని వెల్లడించారు. అందరం కలిసి మీటింగ్ ఏర్పాటు చేయాలని అనుకున్నా మని.. కాపు రిజర్వేషన్ల కోసం పోరాడుతాం అన్ని పార్టీలు మద్దతు కోరతామని చెప్పారు. రిజర్వేషన్లు అనేవి ఒక పార్టీతో ,వ్యక్తితో అయ్యే పని కాదని వ్యాఖ్యానించారు. అందరి మద్దతు కావాలని పేర్కొన్నారు. ముద్రగడతో కలిసి పని చేసిన వాళ్లందరూ భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. కాపుల గురించి ఎవరు సమావేశాలు పెట్టినా వెళతానని.. టిడిపి కాపులు వైసీపీ కాపులు అంటూ ఉండరు.. పార్టీని బట్టి కులం రాదని వ్యాఖ్యానించారు. కాపు నేతల మధ్య ఎటువంటి ఫైటింగ్ లేదని స్పష్టం చేసారు. దీంతో.. ఇప్పుడు కాపు నేతల వరుస ప్రకటనలు.. సభల తో ఏపీ రాజకీయం కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# ఢిల్లీకి వస్తున్న రైతులు..

## హర్యానా-పంజాబ్ సరిహద్దు శంభు బార్డర్ వద్ద హైటెన్షన్..




ఢిల్లీ: హర్యానా-పంజాబ్ సరిహద్దులోని శంభు బార్డర్ వద్ద హైటెన్షన్ నెలకొంది. మహాపంచాయత్‌లో పాల్గొనేందుకు పంజాబ్, హర్యానా నుంచి ఢిల్లీ వైపుగా వేలాది మంది రైతులు తరలివస్తున్నారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద నిరసన తెలిపేందుకు అన్నదాతలు వస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతిపాదిత భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా తక్కువ ధరకు, సబ్సిడీతో కూడిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్లను తెరవడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు నిరసనకు దిగుతున్నారు. అయితే, వారిని అడ్డుకునేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఢిల్లీలోని కిసాన్ ఘాట్ వద్ద మహాపంచాయత్‌కు 'దేశ్ బచావో మోర్చా' పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా సుమారు 550 రైతు సంఘాలు, సామాజిక సంస్థలు ఇందులో పాల్గొననున్నాయి. అయితే, నేడు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ప్రకటించింది. దీంతో శంభు సరిహద్దును పోలీసులు మూసివేశారు. రైతులను అడ్డుకునేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ అన్నదాతలను నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. బారికేడ్లు, ఇనుప కంచెలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ పంజాబ్ నాయకుడు జర్మన్‌జిత్ సింగ్ బండాలా మాట్లాడారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందం భారతీయ రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు, విస్తృత ప్రజానీకంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. భారతదేశంలోని చిన్న, సన్నకారు రైతుల ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికన్ కంపెనీలు, రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ఈ ఒప్పందం లక్ష్యమని బండాలా ఆరోపించారు. నేడు పంజాబ్ రైతులతో పాటు హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల నుంచి నిరసనలో పాల్గొనేందుకు అన్నదాతలు వస్తున్నారని తెలిపారు. ఒకవేళ తాము ఢిల్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటే అక్కడే శాంతియుత సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ నిరసన ఆరంభం మాత్రమేనని, ఒప్పందాన్ని కేంద్రం రద్దు చేయకపోయినా, తమ డిమాండ్లను పరిష్కరించకపోయినా ఆందోళనను తీవ్రతరం చేస్తామని బండాలా హెచ్చరించారు.

# నైపుణ్యాలకు పదును పెట్టాలి !

జనాభాలో అతి పెద్ద దేశం చైనా. అదే విధంగా ధనిక దేశం కూడా. అంతే కాకుండా విద్యాబోధనలో కూడా నెంబవన్ అనిపించుకునే ప్రయత్నంలో ముందంజలో వుంది. మార్కుల కంటే నైపుణ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ విద్యావిధానంలో సరికొత్త మార్పుకు పునాది వేసింది. చదువుతో పాటు ఆటపాటలతో నైపుణ్యం పెంపొందించే విధంగా కార్యాచరణ చేస్తూనే మరో ప్రక్క వృత్తి విద్యలైన టైలరింగు, భవన నిర్మాణం,హెయిర్ కటింగ్, వంటలు చేయడం, ఈత వంటి నిజ జీవితంలో ఉపకరించే అనేక రకమైన పనులను,వృత్తి విద్యలను చిన్నతనం నుంచే పాఠశాలల్లో నేర్పిస్తుంది. పాఠ్యాంశాలలో సిలబస్‌గా చేర్చి పిల్లల్లో వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తోంది.నిజంగా ఇది చాలా మంచి ఆలోచన. బస్తాల,బస్తాల పుస్తకాలను వీపుపై మోసుకెళ్ళి ఉదయం నుండి సాయంత్రం వరకు చదువుతూ సాయంత్రం నుండి మరల స్టడీ అవర్స్ అంటూ రాత్రి 8,9 గం.ల వరకు వారిని చదివిస్తూ శారీరకంగా, మానసికంగా వారికి విశ్రాంతి లేకుండా చేస్తున్నాయి. నేటి కాన్వెంట్‌లు, కార్పొరేట్ కాలేజీలు, విద్యార్థులు అందరూ పెద్ద పెద్ద చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు చేయాలంటే అది కుదరని పని. వృత్తి విద్యలలో వారికి తర్ఫీదు ఇస్తే అది వారి జీవనాధారానికి దోహదపడుతుంది.ఒలింపిక్స్‌లో అధిక పథకాలను కూడా చైనా కైవసం చేసుకుంది.జనాభాలో కాదు ప్రతి విషయంలోనూ కూడా చైనా రెండవ స్థానంలో నిలుస్తూ తన సత్తా చాటుకుంటున్నది. ఆఖరికి రోడ్లు వేసే విషయంలో కూడా చైనా డ్రోన్లను,ఆటానమస్ రోబోట్లును ఉపయోగించి 158 కిలోమీటర్ల పొడవైన ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించింది. ట్రాఫిక్ అధికంగా ఉన్న నేటి తరుణంలో తక్కువ సమయంలో ఈ తరహా రహదారులను నిర్మించడం నిజంగా హర్షించదగ్గర విషయమే. వారి మేధాశక్తిని అభినందించాల్సిందే. ఒక ఐడియా జీవితాన్నే మార్చేస్తుంది అంటారు. ఒక వినూత్న ఐడియా మానవాళినే మహోన్నతునిగా మార్చేస్తుంది.దేశాన్ని ఆదర్శవంతంగా నిలపడంతో పాటు అగ్రదేశాల మధ్య అగ్రస్థానం లో నిలబెడుతుంది మన ప్రభుత్వం వారు విద్యార్థులకు వారి వారి శ్రద్ధను బట్టి ఆయా కోర్సులు తీసు కునే వెసులుబాటు కల్పించి వారిని నిష్ణా తులుగా తీర్చిదిద్దాలి.దాని వలన నిరుద్యోగ సమస్యను కూడా కాస్త తగ్గించ వచ్చు. దేశమూ అభివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు పాలకులు ఈ దిశగా ఆలోచించి సత్వర నిర్ణయం తీసుకోవాలి.



- గొర్రెల సత్యవతి, సెల్ : 9492387819

# రు 31.67 లక్షలు విలువైన డీ స్లడ్జింగ్ వాహనం అందజేత

కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కరప గ్రామానికి చెందిన ఎస్సి గ్రూప్ కు డీ స్లడ్జింగ్ వాహనశీ అందించారు. జిల్లా కలెక్టర్, కాకినాడ వారిచే యెన్.ఎస్.కే.ఎఫ్.డి.సి పధకము క్రింద మంజూరు చేయబడిన రూ. 31,67,326/- విలువగల డీ స్లడ్జింగ్ వాహనమును సోమవారం కరపకు చెందిన కసిమ్కోట సత్యనారాయణ మరియూ 4 గురు సభ్యులు గల గ్రూప్ నకుఅందించారు. కార్య నిర్వాహక సంచాలకులు, తూర్పు గోదావరి జిల్లా షెడ్యూల్డు కులముల సహకార సంఘము కాకినాడ ప్రగతి భవనం ప్రాంగణములో అందచేసి, లబ్ధిదారులను యూనిట్ ను సక్రమముగా వినియోగించుకొని, స్వయం ఉపాధి పొంది, క్రమము తప్పకుండా ఋణమును చెల్లిన్చవలసినదిగా వారికి అవగాహన కల్పించినారు.

# శాంతనపూర్ కాలనీలో నగరపాలక సంస్థ కమిషనర్ విస్తృత పర్యటన

**స్థానిక సమస్యల పరిష్కారానికి అధికారులకు ఎన్.వి. సత్యనారాయణ ఆదేశాలు**

**డ్రైనేజీ కాలువను మూసివేసిన యజమానికి 5,000 జరిమానా**



కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ మంగళవారం మూడో డివిజన్ పరిధిలోని శాంతనపూర్ కాలనీలో విస్తృతంగా పర్యటించి స్థానిక సమస్యలను స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా తాగునీటి నాణ్యత, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుధ్యం, పార్కుల నిర్వహణ మరియు వీధి కుక్కల నియంత్రణ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తాగునీటి క్లోరినేషన్, విద్యుత్ దీపాల ఏర్పాటు కాలనీలో తాగునీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపిన కమిషనర్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల్లో నీటి క్లోరినేషన్ సమర్థవంతంగా చేపట్టాలని డ్రింకింగ్ వాటర్ విభాగాన్ని ఆదేశించారు. ప్రజలు కూడా నీటిని మరిగించి తాగాలని సూచించారు. అలాగే వెలుతురు లేని ప్రాంతాల్లో నాలుగు కొత్త వీధి దీపాలను, పార్కులో మరో రెండు లైట్లను వెంటనే ఏర్పాటు చేయాలని డీఈని ఆదేశించారు. పార్కులో పెరిగిన కలుపు మొక్కలను, అమ్మవారి ఆలయం సమీపంలోని వాకింగ్ ట్రాక్ వద్ద ఉన్న గడ్డిని తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని హార్టికల్చర్ అధికారులకు స్పష్టం చేశారు. డ్రైనేజీ పరిశీలన సందర్భంగా ఒక ఇంటి యజమాని నిర్మాణ పనుల కోసం కాలువను పూర్తిగా మూసివేయడాన్ని కమిషనర్ గుర్తించారు. దీనివల్ల వర్షపు నీరు రోడ్డుపైకి వస్తుండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సదరు యజమానికి ?5,000 జరిమానా విధించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజా డ్రైనేజీలను మూసివేస్తే కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని హెచ్చరించారు. పారిశుధ్యానికి ప్రజల సహకారం అవసరం డ్రైనేజీల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని, ప్రజలు చెత్తను కాలువల్లో వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో అక్రమ ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, వీధి కుక్కల సమస్య నివారణకు డాగ్ స్క్వాడ్ ద్వారా చర్యలు వేగవంతం చేశామని తెలిపారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, టౌన్ ప్లానింగ్ రామ్మోహన్, డీఈ లక్ష్మీనారాయణ, రత్నమాల, శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాల వ్యాపారులకు లైసెన్స్ తప్పనిసరి : వెటర్నరీ డాక్టర్




గోకవరం (జి ఎస్ బి వార్త) జూలై 21 : గోకవరం మండలంలో పాలలో కల్తీ నివారించేందుకు ప్రభుత్వం 12 పాల వ్యాపార లైసెన్సులు మంజూరు చేసినట్లు వెటర్నరీ డాక్టర్ లోకేశ్ సోమవారం తెలిపారు. పరిధిలోని 14 గ్రామాల పాల వ్యాపారులు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం ఆయన చేశారు. ఒకవేళ అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహిస్తే రూ. 5 లక్షల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

# ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను పరామర్శించిన వంగవీటి రాధ

**జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్ల రమేష్**



జగ్గంపేట జూలై 21 జిఎస్బి వార్త : కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రంలోని కిర్లంపూడిలో దివంగత మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం గారి నివాసానికి విచ్చేసిన వంగవీటి రాధ గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు వంగవీటి రాధ గారితో కలిసి పాల్గొన్నారు. ముద్రగడ పద్మనాభం గారి మరణం కాపు సమాజానికి తీరని లోటని పేర్కొంటూ, సమాజ హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం ముద్రగడ పద్మనాభం గారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాపు సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో 506 మార్కులు సాధించి ఎంబిబిఎస్ ఎన్నికైన రామ్ సాయి ఉమేష్

**పలువురు అభినందనలు**



గోకవరం జూలై 21 జిఎస్బి వార్త : ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్ష లో 506 మార్కులు సాధించి, ఆల్ ఇండియా క్యాటగిరి లో 784 ర్యాంకుతో మెడికల్ విభాగంలో గోకవరం గ్రామానికి చెందిన రామేశ్వరం లోహిత్ రాం సాయి ఉమేష్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. 4వ తరగతి నుండి 8వ తరగతి వరకు రాజమండ్రి డాక్టర్. కేకేఆర్ ఎస్ స్కూల్లోనూ, 9, 10 తరగతిలో కాతేరు తిరుమల హై స్కూల్ లో విద్య నభ్యసించి పదవ తరగతి లో 565 మార్కులు సాధించాడు. ఇంటర్మీడియట్ తిరుమల జూనియర్ కాలేజీలో నందు విద్య నభ్యసించి 1000 మార్కులకు గాను 971 మార్కులతో విజయం సాధించాడు. లోహిత్ రామ్ సాయి ఉమేష్ తల్లిదండ్రులు రామేశ్వరం హరినాథ్, మిర్తివాడ సుధా లక్ష్మి కొత్తపల్లి మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గా,ఉపాధ్యాయరాలు గా పని చేయుచున్నారు. ఉమేష్ చెల్లి గీతాన్విత శ్రీ 9వ తరగతి చదువుతున్నది. లోహిత్ రాం సాయి ఉమేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎంబిబిఎస్ లో సీటు రావడానికి కాతేరు తిరుమల అకాడమీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని లెక్చరర్స్ చెప్పేది శ్రద్ధగా విని, వారి ప్రోత్సాహము గైడెన్స్ తో కష్టపడి చదివి నీట్ లో 506 మార్కులు సాధించానని, నాకు మా తల్లిదండ్రుల నుండి ఎంతో ప్రోత్సాహం ఉండేదని, మెడిసిన్ పూర్తి చేసుకుని పేద రోగులకు ఉచితంగా వైద్యం అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. లోహిత్ రామ్ సాయి ఉమేష్ సాధించిన ఈ విజయానికి పలువురు మండల అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, పలువురు ఉపాధ్యాయులు, నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షులు మరియు సభ్యులు, కుటుంబ సభ్యులు, హితులు, సన్నిహితులు అభినందనలు తెలియజేశారు.

# మహిళలపై దాడులను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ధర్నా

కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలో నిరసన ధర్నా నిర్వహించారు.?నగరంలోని ఇంద్రపాలెం సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 40 మంది జిల్లా మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు, బద్వేలు సంఘటనలే ఇందుకు నిదర్శనమని, ప్రభుత్వ చేతగానితనం మరియు నిర్లక్ష్య వైఖరి వల్లే అధికార పార్టీ నాయకులు ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధమైన పాలన పక్కనపడి "రెడ్ బుక్" రాజ్యాంగ పాలన సాగుతోందని, పోలీస్ యంత్రాంగం కూడా అధికార పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తోందని విమర్శించారు. ప్రజలందరూ ఈ పరిణామాలను గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాళ్లు మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి(కుమార్) జమ్మలమడక నాగమణి, విజయలక్ష్మితో పాటు పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను 10 వేలకు పెంచాలి

**డీవైఎఫ్ఐ డిమాండ్ - కాకినాడలో నిరుద్యోగుల భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ముట్టడి। స్పందించకపోతే 'ఛలో విజయవాడ'కు పిలుపు**





కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల సంఖ్యను పెంచి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలో నిరుద్యోగ యువత భారీ ఎత్తున ఆందోళన చేపట్టింది. కొండయ్యపాలెం బ్రిడ్జి జెండా సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వం, హోంశాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల ప్రస్తావనే లేకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రధాన డిమాండ్లు. గతంలో ప్రకటించిన 11,639 కానిస్టేబుల్ పోస్టులకు బదులుగా కేవలం 2,500 పోస్టుల భర్తీకి సిద్ధపడటం నిరుద్యోగులను మోసం చేయడమేనని, వెంటనే కనీసం 10,000 పోస్టులతో నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 7 ఏళ్లుగా సరైన నోటిఫికేషన్లు లేనందున నిరుద్యోగుల వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అసెంబ్లీలో హోంశాఖ మంత్రి అనిత 19,999 ఖాళీలు ఉన్నాయని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ మేరకు ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా భూములు కట్టబెడుతున్న ప్రభుత్వం, చదువుకున్న యువతకు ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త నిరుద్యోగులతో 'ఛలో విజయవాడ' నిర్వహిస్తామని హెచ్చరించారు.?అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం. హరేంధిర ప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు టి. రాజా, వాసు, సత్యం, జయరాం, ఆదర్శ్, కార్తిక్, రాజు, రామకృష్ణ మరియు పెద్ద సంఖ్యలో నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

# గిరిజన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలి :

**పౌర సంక్షేమ సంఘం డిమాండ్**



కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : ఏజెన్సీ ప్రాంతాల మనుగడ, గిరిజనుల హక్కుల రక్షణ కోసం పాడేరులో నిర్వహించిన 'చలో పాడేరు' మహాధర్నాకు పౌర సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఏజెన్సీ ప్రాంతాల్లో నెలకొన్న అశాంతిని నివారించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. జీవో నెం. 3 స్థానంలో కొత్త చట్టం: ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఏజెన్సీ ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకు 100% రిజర్వేషన్లు కల్పించేలా 'జీవో నెం. 3' స్థానంలో వెంటనే చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేయాలి. 1/70 చట్టం కఠిన అమలు: గిరిజన ప్రాంతాల సంస్కృతి, ఉనికి, భూమి రక్షణకు కీలకమైన 1/70 చట్టాన్ని నీరుగార్చకుండా మరింత కఠినంగా అమలు చేయాలి.అల్లూరిసీతారామరాజు జిల్లా గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి, ప్రమోషన్లలో అన్యాయం జరగకుండా ఉండేందుకు ఈ జిల్లాను జోన్-1లోనే కొనసాగించాలి. రాబోయే ముఖ్యమంత్రి పర్యటనలోనే ఈ ప్రధాన డిమాండ్లపై సానుకూలమైన, స్పష్టమైన అధికారిక ప్రకటన వెలువరించాలని రమణరాజు విజ్ఞప్తి చేశారు.

# వేళంగి లో మాజీ సర్పంచ్ డాక్టర్ బూసం సుబ్రహ్మణ్యం జయంతి



కరప , జూలై 21:(జిఎస్ బి వార్త) : కరప మండలం వేళంగి మాజీ సర్పంచ్ డాక్టర్ బూసం సుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ ఆధ్వర్యంలో వేళంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ డాక్టర్ బూసం సుబ్రహ్మణ్యం అందించిన వైద్య సేవలు, గ్రామాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల నుంచి అధిక రుసుములు తీసుకోకుండా సేవలందించిన ఆయనను గ్రామస్తులు ప్రేమగా పది రూపాయల డాక్టర్ గా పిలుచుకునేవారని తెలిపారు. వేళంగి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అఖండ మెజారిటీతో ఎన్నికై 2001 ఆగస్టు 17న బాధ్యతలు స్వీకరించిన ఆయన, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలోని రోగులు, ప్రజలకు పండ్లు, కేక్, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కాలేపు జ్ఞానేశ్వరి, కాలేపు వెంకటేశ్వర స్వామి, గ్రామ పెద్దలు మెర్ల వీరయ్య చౌదరి, డాక్టర్ బొండా వెంకన్నారావు, పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్, కుంచె సాంబమూర్తి, డాక్టర్ జార్జ్, కంచి తేజ గణేశ్, కె. సాయికుమార్, సానా శ్రీను,పురం ప్రసాద్, మోకన అశోక్ కుమార్, పంచాయతీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ ప్రతినిధులు ఎర్ర విక్రమ్, నక్కిళ్ల వేణు,చప్పిడి నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం

ఎమ్మార్పీఎస్




కాకినాడ, (జిఎస్ బి వార్త ) : హోం మంత్రి వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత పై వైస్సార్సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని మంగళవారం కాకినాడ లో ఎం ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి. కాకినాడ జిల్లా ఇంచార్జ్ పసుపులేటి చిన్న బాబు మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహిళా మంత్రిపై నీకు సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని, ఈ పదవిని పట్టుకొని ఊగులాడుతున్నావని అత్యంత హీనంగా, నీచమైన భావన వచ్చే విధంగా అంబటి రాంబాబు అవమానకరంగా మాట్లాడారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు మాదిగ జాతికి, యావత్ మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి స్పందించకపోతే మాదిగ ప్రజలు, యావత్తూ మహిళా సమాజ ఆగ్రహానికి వైసీపీ గురికాక తప్పదన్నారు. మీరు మాట్లాడే ఇలాంటి అహంకార పూర్తి వ్యాఖ్యలు ఎక్కడైనా చెల్లుతాయామో గాని , మాదిగల దగ్గర మాత్రం చల్లవని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో జిల్లా కో ఇన్చార్జ్ వల్లూరి సత్తిబాబు మాదిగ,కాకినాడ జిల్లా కోఇంచార్జ్ అనంతవరపు రాజు మాదిగ.. కాకినాడ జిల్లా కో ఇన్చార్జ్ పలివెల నవీన్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ కాకినాడ.టౌన్ అధ్యక్షులు. తుమ్మలపల్లి సంతోష్ కుమార్ మాదిగ,.. తుని నియోజకవర్గం ఇంచార్జ్ మీరా కింతాడ సత్తిబాబు మాదిగ. జగ్గంపేట నియోజకవర్గం కో ఇన్చార్జ్ మండే దేవిడ్రాజు మాదిగ, సామర్లకోట మండల అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్ మోర్త కృపారావు మాదిగ.. కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్ వేమగిరి రవి మాదిగ చీలి ప్రేమ్ కుమార్ మాదిగ తుని మండలం ఇంచార్జ్,. పెద్దాపురం మండలమీరా అధ్యక్షులు ఇప్పత్తి రవి మాదిగ... తుమ్మలపల్లి చిన్నబాబు మాదిగ మిరియాల వీరబ్బాయి మాదిగ.. కాకినాడ రూరల్ MSP అధ్యక్షులు నాని మాదిగ. నడుకుర్తి రాజు మాదిగ మోటుకూరి వరలక్ష్మి మాదిగ. తుని మండలం మీరా అధ్యక్షులు రాయి మోషే మాదిగ తొండంగి మండలం ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు కామరాజు మాదిగ. ఆరుగుల కర్నేలు మాదిగ. కొమ్ముకూరి నాగేశ్వరావు మాదిగ. గొల్లప్రోలు మండల అధ్యక్షులు ఎం ఆర్ పి ఎస్ ఉదయమాదిగ, గొల్లప్రోలు టౌన్ నాయకులు ప్రసాద్ మాదిగ. పిఠాపురం గౌరవ అధ్యక్షులు ఉడత వీరబాబు మాదిగ.. పిఠాపురం టౌన్ నాయకులు జి సురేష్ మాదిగ సునీల్ మాదిగ, సర్పవరం గ్రామ అధ్యక్షులు అశోక్ మాదిగతదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో సామర్లకోట రైల్వే ఫ్లైఓవర్

## పట్టించుకోకుంటే భారీ మూల్యం తప్పదు







సామర్లకోట, జులై 21, జి ఎస్ బి వార్త : ఆరుపదుల సంవత్సరాల చరిత్ర కలిగిన వంతెన ఇది...ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రోడ్డు రవాణాకు అత్యంత కీలకమైన రహదారులను కలిపే వంతెన ఇదే. అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే మహమ్మద్ ఇస్మాయిల్ కాలంలో నిర్మించిన సామర్లకోట రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రస్తుతం సిధిలావస్థకు చేరుకొని కూలెందుకు సిద్ధంగా ఉంది. అదే గనుక జరిగితే ప్రభుత్వం భారీగానే మూల్యం చెల్లించాల్సి వస్తుందని పెద్దలు అభిప్రాయ పడుతున్నారు.

వంతెన ప్రాధాన్యం : సామర్లకోట రైల్వే వంతెనకు జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. కాకినాడ నుంచి రాజమహేంద్రవరం వెళ్ళాలన్నా, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మీదుగా ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్ళాలన్నా, రైల్వేలో ప్రధాన కూడలిగా ఉన్న సామర్లకోట రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకోవాలన్నా, ద్వారపూడి, కడియం మీదుగా రాజమహేంద్రవరం వెళ్ళాలన్నా, మధురపూడి ఎయిర్ పోర్టుకు, కాకినాడ పోర్ట్ నుంచి పెద్దాపురం ఏడీబీ రోడ్డులో ఉన్న ప్రముఖ పారిశ్రామికలకు వెళ్ళాలన్నా ఈ వంతెనను దాటుకునే వెళ్ళాల్సి ఉంది. అంతకు మించి ఆయా ప్రాంతాల నుంచి పంచారామ క్షేత్రాల్లో ప్రధాన క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి ప్రజలు, భక్తులు వెళ్ళాలన్నా ఈ వంతెనే ప్రధాన ఆధారం. ఇంతటి ప్రాధాన్యత కలిగిన వంతెనకు ప్రస్తుతం ప్రమాదం పొంచివుంది. పైకి మేడిపండు చందంగా కనిపిస్తున్న లోపలమాత్రం వంతెన నిర్మాణం అంతా సిధిలావస్థకు చేరుకొని ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. వంతెన నిర్మాణం కోసం నిర్మించిన భీములు సిధిలమయ్యాయి. ఊచలు బయటకు కనిపిస్తూ కాంక్రీట్ రాలిపోతుంది. దానికి మించి వంతెనకు నిర్వహణ లోపం కారణంగా నేలలో మొలిచిన మాదిరిగా వంతెన రక్షణ గోడల బీటల్లో మొలిచిన మొక్కలు కాస్తా వృక్షాలుగా విస్తరించాయి. దానితో వంతెన నిర్మాణం పూర్తిగా సిధిలావస్థకు చేరుకుంది.

బెంబేలెత్తుతున్న సత్యనారాయణ పురం ప్రజలు : శిధిలావస్థకు చేరుకున్న రైల్వే వంతెన కారణంగా సత్యనారాయణ పురం ప్రాంత ప్రజలు బెంబేలెత్తుతూ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నారు. వంతెనను ఆనుకుని క్రింది భాగంలో సత్యనారాయణ పురం కాలనీ, కాలనీకి సంభందించి రామాలయం ఉండగా సిధిలమైన వంతెన రక్షణ గోడ ఎప్పుడు కులుతుందో తెలియక భయంతోనే అక్కడి ప్రజలు కాలం గడుపుతున్నారు. ఇదే వంతెన పైనుంచి సత్యనారాయణ పురం వైపు పలుమార్లు భారీ వాహనాలు అదుపుతప్పి క్రిందకు పడిన సందర్భాలు ఉన్నట్టు స్థానిక ప్రజలు చెబుతూ వంతెన పరిస్థితి పై ఆందోళన చెందుతున్నారు. అనుకోని సంఘటన జరిగితే ప్రాణనష్టం, ఆస్తినష్టం భారీగానే ఉ ండబోతుందని వారు అభిప్రాయ పడుతున్నారు. శిధిలావస్తకు చేరుకున్న వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి గత దశాబ్ద కాలంగా ప్రజల నాయకులు ప్రజా ప్రతినిధులు అధికారుల ద్వారా ప్రయత్నిస్తున్నా ఆ ప్రయత్నం ఒక కొలిక్కి రావడం లేదు. కొత్త వంతెన నిర్మాణం అయితే తప్పనిసరిగా జరగాల్సి ఉంది. 60 సంవత్సరాల క్రితం అప్పటి జనాభా, ట్రాఫిక్ కు అనుగుణంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు జనాభాతోపాటు ఈ వంతెన పై రాక రాకపోకలు సాగించే వాహనాల సంఖ్య అనేక రెట్లు పెరగడంతో ఈ వంతెన పై ట్రాఫిక్ సమస్య విపరీతంగా మారింది. దానికి మించి వంతెన జీవితకాలం పూర్తవగా ఆర్ అండ్ బి అధికారులు దీనిని పట్టించుకోవడం మానేశారు. దానితో ఈ వంతెన పరిస్థితి ప్రస్తుతం అత్యంత దయనీయంగా మారింది.

నాలుగు రోడ్ల సదుపాయంతో వంతెనవసరం : సామర్లకోట రైల్వే ఫ్లైఓవర్ వంతెన నిర్మాణానికి అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించాలని జిల్లా మానవహక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజు వేలాది వాహనాలు ఈ వంతెన మీదగా రాకపోకలు సాగిస్తుండగా ఏదైనా ప్రమాదం జరిగితే దాని వలన కలిగే నష్టం అంచనాకు మించి ఉంటుందని ఆయన అంటున్నారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు ఈ వంతెన పై నిత్యం ట్రాఫిక్ స్తభించి వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఈ సమయాల్లో అత్యవసర సర్వీసులు అయిన అంబులెన్స్ లు సైతం ట్రాఫిక్ లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో సామర్లకోట రైల్వే ఫ్లైఓవర్ వంతెనను నాలుగు రోడ్ల వంతెనగా మార్పు చేసి నిర్మించాలని, తద్వారా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కలుగుతుందని జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు అప్పలకొండ, ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

# సమాజానికి రోటరీ సేవలు అవసరం

ధరణి రమణారావు.



కాకినాడ జూలై:21(జిఎస్ బి వార్త) : సమాజ అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సేవ కార్యక్రమాల ద్వారా సహకరించడం రోటరీ వంటే వేదిక ద్వారానే సాధ్యపడుతుందని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత టి వి రమణ రావు అన్నారు. రోటరీ ఎలైట్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన ఉత్సవం స్థానిక రోటరీ క్లబ్ లో ఘనంగా జరిగింది. క్లబ్ నూతన అధ్యక్షులుగా లంకె లేనిన్ కార్యదర్శిగా తుమ్మలపల్లి నారాయణరావు, కోశాధికారి గా సునీల్ ఉపాధ్యక్షులు, ఉ పాధ్యక్షులు గా గీసాల శ్రీనివాసరావు, ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్గా పవన్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా తమ్మా బత్తుల రవి, సర్వీస్ డైరెక్టర్ గా నాయన సత్యనారాయణ రోటరీ పోలియో చైర్మన్గా కర్రీ రాజా భాస్కర్ రెడ్డి,రోటరీ ఫౌండేషన్ చైర్మన్ గా కళ్యాణ్, పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ గా డాక్టర్ అనీష్ కుమార్ ,క్లబ్ సర్వీస్ చైర్మన్గా కృష్ణ భావరాజు, లెర్నింగ్ ఫెసిలిటేటర్ గా గాజుల బ్రహ్మానందం మరియు కార్యవర్గం చేత ఇమ్మిడియట్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ టీవీ రమణారావును ఐ పి డి జి డాక్టర్ కల్యాణ చక్రవర్తి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ముఖ్యఅతిథిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రమణారావు ప్రసంగిస్తూ రోటరీ ద్వారా విద్యా వైద్య రంగాలతో పాటు గ్రామీణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. మహిళా సాధికారతకు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. బ్లడ్ బ్యాంక్ లతో పాటు ఫిజియోథెరపీ యూనిట్లను నిర్వహిస్తూ ప్రజా ఆరోగ్యానికి రోటరీ పెద్దపీట వేస్తోందని ఆయన అన్నారు. రోటరీ స్థాపించి 120 సంవత్సరాలు కు పైగా అవుతోందని ప్రపంచవ్యాప్తంగా నిత్యము సేవా కార్యక్రమాలు చేసే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థగా గుర్తింపు పొందడమే గాక పలు దేశాల్లో రోటరీ భాగస్వామ్యంతో ప్రభుత్వాల సైతం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు .పోలియో రహిత ప్రపంచాన్ని అందించేందుకు గత నాలుగు దశాబ్దాలుగా రోటరీ చేస్తున్న కృషి ఫలితంగా రెండు దేశాల మినహా పోలియో వ్యాధిని అంతం చేయగలిగామని రమణ రావు చెప్పారు. దీనికోసం లక్షలాది కోట్ల రూపాయలు రోటరీ సభ్యులందరూ తమ విరాళాల రూపంలో అందించి ఆరోగ్య ప్రపంచానికి ఎంతో సహాయం చేశారని కొనియాడారు .పోలియో ఫండ్ సేకరణకు మన డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సుమారు 1500 కిలోమీటర్లు సైకిల్ యాత్ర ద్వారా శ్రీకాకుళం జిల్లా నుండి కృష్ణాజిల్లా వరకు వినూత్న సేవా కార్యక్రమం నిర్వహించారని గుర్తు చేశారు. ఇంతటి గొప్ప ఆలోచన పరుడు మరియు గొప్ప వైద్యుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మన నగరంలో ఉండడం మన అందరి అదృష్టంగా భావించాలని రమణారావు హర్షన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇతర రోటరీ క్లబ్బులు సభ్యులతో పాటు బ్లూ స్టార్ రవి, ఇమిడియట్ ఫాస్ట్ ప్రెసిడెంట్ బి పవన్ కుమార్, పూర్వపు కార్యదర్శి స్రవంతి తో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకారంలో వారాహి అమ్మవారు

## ...పూజలలో పాల్గొన్న ఎంఎల్ఏ నల్లమిల్లి



పెదపూడి.(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ బిక్కవోలు రోడ్డు నందు వెలసి ఉన్న శ్రీ వారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో ఏడవ రోజు సప్తమి మంగళవారం పర్వదినం సందర్భంగా శాకాంబరి అలంకారంలో దర్శనమిచ్చారు. పాడి పంటలు సమృద్ధిగా ఉండి సకాలంలో వర్షాలు పడి రైతుల కష్టాలు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారాహి అమ్మవారిని కూరగాయలతో అలంకరించడం ఆషాడ మాసం లో శ్రేష్టమని కన్వీనర్ ద్వారంపూడి యువరాజారెడ్డి తెలిపారు. తెల్లవారుజాము నుండి అమ్మవారికి విశేషమైన కుంకుమ పూజలు మామిడాడ మరియు అనపర్తి గ్రామం మహిళా భక్తుల ఆధ్వర్యంలో శ్యామలా దేవి పారాయణం, వారాహి పారాయణం నిర్వహించారు. భక్తులకు నల్లమిల్లి వీర వెంకట రామారెడ్డి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.



శాకంబరీ అలంకారంలో అమ్మవారిని అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ కమిటీ పూర్ణకుంభ స్వాగతాన్ని పలికి విశేషమైన పూజాది కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని కానుకగా అందజేశారు. ఆయన వెంట కూటమి నాయకులు పెద్దలు అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికి అమ్మవారికి విశేషమైన ఏక హారతి, ద్విహారతి, పంచహారతి ,నక్షత్ర హారతి, కుంభహారతి, ప్రీతికరమైన కూష్మాండ హారతులను ఆలయ ప్రధాన అర్చకులు త్రిపాటి పాండే శుక్ల ,సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారాహి అమ్మ మాలదారులు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ముంపు పొలాలను పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు...



సామర్లకోట, జూలై 21, జి ఎస్ బి వార్త : రైతుల ఇబ్బందులను పరిష్కరిస్తూ వరిసాగు విషయంలో మెరుగైన సేవలు అందించాలని జిల్లా వ్యవసాయ సంచాలకులు కే రాబర్ట్ పాల్ అధికారులను ఆదేశించారు. సామర్లకోట మండలం లో ఉన్న వికే రాయపురం గ్రామంలో ఉన్న తూటేరు డ్రెయిన్ లో ఉన్న గుర్రపు డెక్క పేరుకుపోవడం వలన దెయ్యాల దొడ్డి ప్రాంతంలోని ముంపుకు గురైన వరి పొలాలను జిల్లా వ్యవసాయ సంచాలకులు రాబర్ట్ పాల్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వికే రాయపురం రైతులు ఆయనతో మాట్లాడుతూ వేట్లపాలెం మిగులు జలాలు నుంచి వచ్చే నీటిని పంట భూములకు వినియోగించు కుంటుండగా అనంతరం మిగులు జలాలు అక్కడ నుంచి తూటేరు డ్రెయిన్ నుంచి ఇంద్ర పాలెం లోని మురుగు కాలువ ద్వారా సముద్రానికి కలుస్తుందన్నారు. అయితే పంట పొలాల్లోని ఈ అదనపు జలాలు సముద్రానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన తూటేరు డ్రైన్ లో గుర్రపు డెక్క పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహం జరగక ఆ జలాలు పొలాలను ముంచేత్తుతున్నాయని ఫిర్యాదు చేశారు. ఆ విషయమై వ్యవసాయ జెడిఎ రైతులతో మాట్లాడుతూ ఈ విషయం జిల్లా కలెక్టర్ నోటీసులో పెట్టడం జరిగిందన్నారు. కలెక్టర్ డ్రెయిన్ శాఖ అధికారులకు తగిన సూచనలు ఇప్పటికే ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని ఆయన వివరించారు. కాగా ముంపు పొలాల రక్షణ పై సంచాలకులు రాబర్ట్ వ్యవసాయ అధికారులకు పలు ఆదేశాలు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కాకినాడ ఎడిఎ కే దుర్గ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్, గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గాప్రసాద్, సొసైటీ అధ్యక్షులు కుర్రా రాజు, కుర్రా చంటిబాబు, గొల్లపల్లి రాంబాబు, ఇమిడిసెట్టి రాఘువ, ఇంటి వెంకట్రావు, వేలమర్తి బుల్లి రాజు, వెలమర్తి శ్రీనివాసరావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాష్టమి పూజలు

సామర్లకోట, జూలై 21, జి ఎస్ బి వార్త : దుర్గాష్టమి మహా పర్వదిన పురస్కరించుకుని పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమారా రామ భీమేశ్వర ఆలయంలో మహిషాసుర మర్దని అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కంటే జగదీష్ మోహన్, ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఉదయం నుండి మహిషాసురమర్ధిని అమ్మవారికి ఆలయ అర్చకులు, వేద పండితులు అభిషేకము, నిరాజన మంత్రపుష్పములు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ అధికారులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాదరావు, తాతపూడి సత్య అరుణ్ వంశీ, గొర్తి సత్యనారాయణ, తాతపూడి పవన్ కుమార్, అలోక్ చంద్రజైన్, కంచర్ల సుష్మ మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ, బాడితిమాని లక్ష్మి, గోనిపాటి బుల్లమ్మ , భక్తులు పాల్గొన్నారు.



# కొత్తపల్లిలో లిస్మశాన వాటిక శుభ్రం చేయించండి మహాప్రభో

గోకవరం జూలై 21 జి ఎస్ బి వార్త ఫ గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ వెనుక రోడ్లో మేజర్ పంచాయతీ సమీపంలో రుద్రభూమి పరిస్థితి ఇది.. పట్టించుకునే నాధుడు లేక విరివిగా తుప్పలు పెరిగిపోయి..శివైక్యం పొందిన వారిని కొంచెం కూడా లోపలికి తీసుకెళ్లే దారి లేక శవం కూడా వెళ్లిన వాళ్లు ఎంతో ఇబ్బంది పడుతున్నారు..ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునేవారు లేకపోయారు అంటూ కొత్తపల్లి గ్రామస్తులు వాపోతున్నారు.. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి ఈ స్మశాన వాటికలో తుప్పలు శుభ్రం చేయాలని అలాగే అక్కడ వర్షం పడితే బాడీని కాల్చడానికి ఎటువంటి సౌకర్యం లేదు అని. శవం కూడా వెళ్ళిన వాళ్లకు కూర్చోనే షెడ్డు కూడా శిథిలావస్థకు చేరుకుందని.. దీనికి సంబంధించి తక్షణ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు...



# దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్ నిరసన...




సామర్లకోట, జూలై 21, జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని కోరుతూ సామర్లకోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ పేరుతో నిరసన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. దీంతో రిజిస్టర్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సీతాపతి రావు, గోగు అప్పారావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీవో 396 వల్ల అనేక మంది రోడ్డున పడే ప్రమాదం ఉందని, తక్షణం ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో ను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన జీవో ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం జరుగుతుందన్నారు. దీని వల్ల ప్రజలకు అధిక భారం పడటమే కాకుండా జవాబుదారీ తనం ఉండదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో షేక్ లాల్, పేకేటి రాజా, పేకేటి రమేష్, వెంకట్, గొల్లబ్బాయి, నారాయణ రావు, సూరిబాబు, రాజశేఖర్, పేకేటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూముల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన చేపల చెరువులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### పోలవరం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించిన డా. పిట్టా వరప్రసాద్



రంపచోడవరం, జూలై 22:(జిఎస్ బి వార్త) : పోలవరం జిల్లా అడ్డతీగల మండలం గొండోలు, ఎల్లవరం, గొంటువాని పాలెం గ్రామాల పరిధిలోని గిరిజన భూముల్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సుమారు 150 ఎకరాల్లో చేపల చెరువులు తవ్వి అక్రమంగా చేపల పెంపకం నిర్వహిస్తూ, అక్కడ ఉత్పత్తి అయ్యే చేపలను ఒడిశా రాష్ట్రానికి తరలిస్తున్న గిరిజనేతరులైన ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ బంధువుల ఆధీనంలోని చేపల చెరువులను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి డా. పిట్టా వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలవరం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించిన ఆయన, గిరిజనుల హక్కులను హరించి అక్రమంగా వినియోగిస్తున్న భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, అర్హులైన గిరిజన కుటుంబాలకు చేపల చెరువులుగా కేటాయించి వారి జీవనోపాధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని, ఈ చేపల చెరువు లకు మద్దిగడ్డ రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుంటున్నట్లు దీనివల్ల గిరిజనులకు తాగునీరు సాగునీరు కొరత ఏర్పడుతున్నట్లు కలెక్టర్కు వివరించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను వివరణ కోరారు . ఫిషరీస్ శాఖ అధికారులు, అడ్డతీగల తహసీల్దార్ (ఎమ్మార్వో) ఈ చేపల చెరువులకు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు జారీ చేయలేదని, కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమంగా ఉన్న చేపల చెరువులపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి, సంబంధిత భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపట్టి, సమగ్ర నివేదికను తక్షణమే సమర్పించాలని ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారు

# కార్మికులకు మీరే ఇళ్ల స్థలాలు ఇస్తారా?

### మేమే భూ పోరాటం ద్వారా - స్వాధీనం చేసుకోమంటారా .....
### రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఐ నేత జి ఈశ్వరయ్య హెచ్చరిక
### త్వరలో వేలాదిమందితో ఇంటి గర్జన
### రాజమండ్రి లో ప్రభుత్వ ఇళ్ల స్థలాల పరిశీలన



రాజమండ్రి, జూలై 21: జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దగ్గరగా మూడు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి పేద ప్రజలకు అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఇది సిగ్గుచేటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య తెలిపారు అంతేకాకుండా కార్మిక లోకానికి మీరేనా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేకుంటే భూ పోరాటం ద్వారా మేమే ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పంచి పెడతామని ఆయన తెలిపారు మంగళవారం మధ్యాహ్నం స్థానిక రాజమహేంద్రవరంలో 371 సర్వేనెంబర్ మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని ఆయనతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, దోనేపూడి శంకర్ లు పరిశీలించారు అనంతరం కార్మిక వర్గాన్ని ఉద్దేశించి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాజమహేంద్రవరం మున్సిపల్ కార్మికులు ఈ స్థలాన్ని కార్మిక లోకానికి ఇవ్వాలని కోరుతున్న ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తోందని ఆయన తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇళ్ల స్థలాలు ఇవ్వడం రేషన్ కార్డులు ఇవ్వడం మర్చిపోయిందన్నారు కనీసం టిడ్కో గృహాలపై చిత్తశుద్ధి లేదని ఆయన ప్రకటించారు నవంబర్ నెలలో వేలాది మందితో ఇంటిగర్జన పేరుతో చలో విజయవాడ పిలుపునిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వాన్ని తాడోపేడో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు

# బాలికల వసతి గృహ విద్యార్థులకు ప్రభుత్వ కిట్ల పంపిణీ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

### విద్యార్థుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం -- మంత్రి సుభాష్



రామచంద్రపురం:(జిఎస్ బి వార్త) : విద్యను మించిన ఆయుధం మరొకటి లేదు, ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని, కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. భావితరాల అభివృద్ధిపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలోని స్టీల్ వెల్ పేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రంక్ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, బ్లాంకెట్లు, స్వెటర్లు, టవల్స్, తదితర నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను మంత్రి పంపిణీ చేశారు.

ప్రభుత్వ విద్యకు కొత్త ఊపు -- 'ముస్తాబు'తో పరిశుభ్రతకు ప్రాధాన్యం

సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూఓ పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 'ముస్తాబు' కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు అమలు చేసి, ప్రభుత్వ విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల దూరదృష్టితో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తూనే ఈనెల 22న తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

విద్యార్థుల సమస్యలు విన్న మంత్రి... వెంటనే ఉదార హామీలు

ఈ వసతి గృహంలో ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్‌కు చెందిన 112 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని అధికారులు వివరించారు. విద్యార్థినులతో మంత్రి ప్రత్యేకంగా మమేకమై వారి అవసరాలు, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలోని ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యకు సంబంధించి ఏ అవసరం ఉన్న తాను అండగా ఉంటానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి దాతృత్వానికి మరో నిదర్శనం విద్యార్థినుల అవసరాలను గుర్తించిన మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 112 మంది విద్యార్థినులకు పరుపులు, పిల్లోలు,

రెండు ఇన్వర్టర్లు, కళాశాలలకు వెళ్లి రావడానికి రెండు ఎలక్ట్రిక్ ఆటోలు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమకూర్చనున్నట్లు ప్రకటించారు. మంత్రి ఇచ్చిన ఈ హామీతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేయగా, సమస్యలను ఓపికగా విని వెంటనే పరిష్కారానికి ముందుకొచ్చిన మంత్రి సుభాష్‌కు విద్యార్థినులు, హాస్టల్ సిబ్బంది హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పేద విద్యార్థినికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి పేదరికం కారణంగా బీఫార్మసీ చదువు కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మల్లే రత్నం అనే విద్యార్థినికి మంత్రి తన సొంత నిధుల నుంచి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.

అనకాపల్లి జిల్లా రేవు పోలవరం గ్రామానికి చెందిన రత్నం ప్రస్తుతం రామచంద్రపురంలో చదువుకుంటూ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఉంటోంది. ఆమె చదువు మధ్యలో ఆగిపోకుండా అండగా నిలిచిన మంత్రి దాతృత్వాన్ని విద్యార్థినులు, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎస్‌డబ్ల్యూఓ పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ప్రాధాన్యతగా తీసుకుని విద్యార్థుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి , విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏవీఆర్ఆర్ రాజు, డీఈ శ్రీకాంత్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె . లోవలక్ష్మి, జి. సీతాదేవి, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు, జాస్తి విజయలక్ష్మి, దొమ్మలపాటి విజయలక్ష్మి, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎకరాకు 760 రూ. కట్టుకున్నట్లు అయితే 38000రూ.

## ఇన్సూరెన్స్ కవరేజ్ కొరిపల్లి లో పొలం పిలుస్తోంది



కరప (జిఎస్ బి వార్త) : కరప మండల అరట్లకట్ట, కోరిపల్లి గ్రామాలలో మంగళవారం ఆయా రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని ఐ సత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ సత్య మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావాన్ని దృష్టి లో ఉంచుకొని ప్రతి రైతు, ప్రతి ఎకరాకు ఇన్సూరెన్స్ చేయించు కావాలని తెలియజేశారు. ఎకరాకు 760 రూ. కట్టుకున్నట్లు అయితే 38000రూ. ఇన్సూరెన్స్ కవరేజ్ అవుతుందని తెలిపారు. ఎరువులు మన మండలం లో సరిపడా ఉన్నాయన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సహాయకులు,జెడ్ భావరం సొసైటీ అధ్యక్షులు, గొడ్డటిపాలెం, అరట్లకట్ట, కోరిపల్లి గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ



ఆత్రేయపురం ( జిఎస్బి వార్త) జూలై 21 : శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ చిన్నం బాల శంకర్ రెడ్డి శ్రీమతి లలిత, దంపతులు చిరంజీవి మణికంఠ మరియు ఉజ్వల్ మరియు వారి కుటుంబ సభ్యులు ? 100007/- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.

# కణుపూరులో మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట' కార్యక్రమం..



కోరుకొండ జూలై 21 (జిఎస్ బి వార్త) : రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కొరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో విస్తృత పర్యటన, నేరుగా గ్రామ సచివాలయానికి చేరుకుని ప్రజల నుండి అర్జీల స్వీకరణ అభివృద్ధి పనుల్లో నాణ్యతలో రాజీ పడేది లేదని అధికారులకు స్పష్టం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలనను ప్రతి ఇంటికి చేరువ చేయడమే లక్ష్యంగా, రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ "మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఈ రోజు కొరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. 'గ్రామాభివృద్ధే - రాష్ట్రాభివృద్ధికి పునాది' అనే నినాదంతో, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ఆయన నేరుగా గ్రామ సచివాలయానికి చేరుకున్నారు.గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విద్య, వైద్యం, త్రాగునీరు, వ్యవసాయం, సంక్షేమ పథకాలు వంటి వివిధ అంశాలపై ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. కనుపూరు మణుగూరు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కర్రి దొరబాబు గ్రామంలో పలు సమస్యలపై ఎమ్మెల్యే బలరామకృష్ణకు తెలియపరచగా ఆయన సుమారు 60 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లుగా తెలిపారు. వీటితో ప్రజలకు కావలసినటువంటి వివిధ పనులను చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఆయన స్పష్టం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, రాజానగరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ఈ పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతాయి" అని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ జనసేన నాయకుడు గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కర్రి దొరబాబు, ఎంపీడీవో అశోక్ కుమార్, ముక్క దేవి దుర్గ, ముక్క రాంబాబు, మారిశెట్టి త్రిమూర్తులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం.




కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత పై వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి. కాకినాడ జిల్లా ఇంచార్జ్ పసుపులేటి చిన్న బాబు మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహిళా మంత్రిపై నీకు సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని, ఈ పదవిని పట్టుకొని ఊగులాడుతున్నావని అత్యంత హీనంగా, నీచమైన భావన వచ్చే విధంగా అంబటి రాంబాబు అవమానకరంగా మాట్లాడారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు అంబటి రాంబాబు మాదిగ జాతికి, యావత్ మహిళా సమాజానికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యల మీద అధికార పార్టీని నిలదీసే హక్కు ఉంటుంది. కాని ఒక మహిళా మంత్రిపై అహంకారపూరితంగా, అవమానకర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమన్నారు. ఈ విషయంలో వెంటనే వైఎస్సార్ సీపీ అధినేత వై ఎస్. జగన్మోహన్ రెడ్డి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకునే విధంగా, అలాగే బహిరంగ క్షమాపణ చెప్పించే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి స్పందించకపోతే మాదిగ ప్రజలు, యావత్తూ మహిళా సమాజ ఆగ్రహానికి వైసీపీ గురికాక తప్పదన్నారు. మీరు మాట్లాడే ఇలాంటి అహంకార పూర్తి వ్యాఖ్యలు ఎక్కడైనా చెల్లుతాయామో గాని , మాదిగల దగ్గర మాత్రం చల్లవని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇన్చార్జ్ వల్లూరి సత్తిబాబు మాదిగ,.. కాకినాడ జిల్లా కోఇంచార్జ్.. అనంతవరపు రాజు మాదిగ.. కాకినాడ జిల్లా కో ఇన్చార్జ్ పలివెల నవీన్ మాదిగ కాకినాడ.టౌన్ అధ్యక్షులు. తుమ్మలపల్లి సంతోష్ కుమార్ మాదిగ,.. తుని నియోజకవర్గం ఇంచార్జ కింతాడ సత్తిబాబు మాదిగ. జగ్గంపేట నియోజకవర్గం కో ఇన్చార్జ్ మండే దేవిద్రాజు మాదిగ.. సామర్లకోట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏమరో మోర్త కృపారావు మాదిగ.. కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ వేమగిరి రవి మాదిగ చీలి ప్రేమ్ కుమార్ మాదిగ తుని మండలం ఇంచార్జ్,. పెద్దాపురం మండల అధ్యక్షులు ఇప్పత్తి రవి మాదిగ... తుమ్మలపల్లి చిన్నబాబు మాదిగ మిరియాల వీరబ్బాయి మాదిగ.. కాకినాడ రూరల్ ఎమ్ఎస్పీ అధ్యక్షులు నాని మాదిగ. నడుకుర్తి రాజు మాదిగ మోటుకూరి వరలక్ష్మి మాదిగ. తుని మండలం ఎమ్ఎస్పీ అధ్యక్షులు రాయి మోషే మాదిగ తొండంగి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామరాజు మాదిగ. ఆరుగుల కర్నేలు మాదిగ. కొమ్ముకూరి నాగేశ్వరావు మాదిగ. గొల్లప్రోలు మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఉదయమాదిగ, గొల్లప్రోలు టౌన్ నాయకులు ప్రసాద్ మాదిగ, పిఠాపురం గౌరవ అధ్యక్షులు ఉడత వీరబాబు మాదిగ, పిఠాపురం టౌన్ నాయకులు సురేష్ మాదిగ సునీల్ మాదిగ.. సర్పవరం గ్రామ అధ్యక్షులు అశోక్ మాదిగతదితరులు పాల్గొన్నారు.

# గోకవరం: నాటు సారా తయారీదారుడిపై పీడీ యాక్ట్

గోకవరం జూలై 21 జి ఎస్ బి వార్త : గోకవరం మండలం తిరుమలాయపాలేనికి చెందిన అల్లి శ్రీను అనే నాటు సారా తయారీదారుడిపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు కోరుకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస బాలాజీ మంగళవారం తెలిపారు. శ్రీను చాలాకాలంగా సారా తయారు చేస్తూ పలుమార్లు పట్టుబడ్డా తీరు మార్చుకోకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## మాస్‌రాజాలో ఆ స్పీడ్ ఏం తగ్గలేదు



మాస్ మహారాజా రవితేజ ఈ ఏడాది ఆరంభంలో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో వినోదాన్ని పంచడంలో విఫలం అయిందని చెప్పక తప్పదు. అయినా కూడా ఏమాత్రం తగ్గకుండా రవితేజ జెట్ స్పీడ్‌తో మరో సినిమాను రెడీ చేశాడు. రవితేజ కెరీర్‌లో ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలు చాలానే చేశాడు. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా 'ఇరుముడి' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాలోని రవితేజ పాత్ర ఏంటి? సినిమా కథలో అయ్యప్ప స్వామి మాల ప్రాధాన్యత ఏంటి అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. టైటిల్‌లోనే ఇరుముడి అని ఉన్న కారణంగా ఇది పూర్తిగా భక్తి మూవీ అని భావిస్తున్న వారు చాలా మంది ఉన్నారు. అయితే ఈ సినిమాలో రవితేజ ఫ్యాన్స్ కి కావాల్సిన మాస్ ఎలిమెంట్స్ ఉంటాయని అంటున్నారు. సినిమాసమీక్షలు ఇరుముడి సినిమాతో రవితేజ... రవితేజ, ప్రియా భవాని శంకర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'ఇరుముడి' నుంచి వచ్చిన పాట అందరి దృష్టిని ఆకర్షించింది. రవితేజ ఈ సినిమాలో తండ్రిగా కనిపించబోతున్నట్లుగా కన్ఫర్మ్ అయింది. ఈ సినిమా ఆరు నెలల లోపులోనే దర్శకుడు శివ నిర్వాణ తీసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ చేశాడు. ఆగస్టు 21న విడుదల కాబోతున్న ఈ సినిమాపై రవితేజ చాలా నమ్మకంగా ఉన్నాడు. అందుకు కారణం శివ నిర్వాన చెప్పిన కథ అని రవితేజ సన్నిహితుల వద్ద అన్నాడని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఈ మధ్య కాలంలో శివ నిర్వాన కాస్త స్లో అయ్యాడు కానీ ఇంతకు ముందు ఆయన నుంచి వచ్చిన నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషి సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. దాదాపు మూడు ఏళ్ల తర్వాత శివ నిర్వాన నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో రవితేజ... 'ఇరుముడి' సినిమాతో బాక్సాఫీస్ సందడికి రెడీ అయిన రవితేజ మరో రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని సమాచారం అందుతోంది. ఇరుముడి సినిమా విడుదల కావడమే ఆలస్యం వెంటనే ఆ సినిమాను పట్టాలెక్కించి ఇదే జోష్‌తో వచ్చే ఏడాది ఆరంభంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రవితేజ సక్సెస్ ఫెయిల్యూర్‌లను పట్టించుకోకుండా ఏడాదికి కనీసం రెండు సినిమాలు అనే పాలసీతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతూ ఉంటారు. ఎంతో మంది హీరోలు ఏడాదికి రెండు సినిమాలు అయినా విడుదల చేయాలని కోరుకుంటారు. కానీ సరైన ప్లానింగ్ లేకపోవడంతో ఏడాదికి కనీసం ఒకటి కూడా విడుదల చేయలేక పోతున్నారు. ఇలాంటి సమయంలో రవితేజ ఏడాదిలో క్రమం తప్పకుండా రెండు సినిమాలు విడుదల చేయడంను చూస్తే ఆయన స్పీడ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఫుల్ స్టాప్ పెట్టిన డైరెక్టర్ రవితేజ ఫ్యాన్స్ కోసం... రవితేజ కెరీర్ ఆరంభం నుంచి స్పీడ్‌గానే సినిమాలు చేస్తూ వచ్చాడు. ఒకటి రెండు సినిమాల వల్ల ఆలస్యం అయ్యాడే తప్ప, తనవంతు ప్రయత్నంగా రెగ్యులర్‌గా తన సినిమాలు సెట్స్ పై ఉండే విధంగా ప్లాన్ చేసుకుంటూ ఉంటాడు. ఒక సినిమా సెట్స్ పై ఉండగానే మరో రెండు సినిమాలకు కమిట్ అయ్యే హీరో రవితేజ అనడంలోనూ సందేహం లేదు. ఇప్పుడు ఇరుముడి విడుదల కావడమే ఆలస్యం, కొత్తగా రెండు సినిమాలను రవితేజ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఒక వైపు సీనియర్ దర్శకులతో సినిమాలు చేస్తూ, మరో వైపు కొత్త వారితోనూ సినిమాలు చేస్తూ రవితేజ యంగ్ హీరోలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. చాలా కాలంగా హిట్ కోసం ఎదురు చూస్తున్న మాస్ రాజా అభిమానులకు ఇరుముడి సినిమాతో ఆ హిట్ దక్కేనా అనేది చూడాలి. ఇరుముడి ఫలితం ఎలా ఉన్నా రవితేజ మాత్రం అదే స్పీడ్‌తో వరుసగా సినిమాలు చేయడం ఖాయం. అభిమానులకు హీరోల భారీ బ్లాక్ బస్టర్‌ల కంటే వరుస సినిమాలు విడుదల కావడం కావాలి. అదే రవితేజ పాటిస్తూ వస్తున్నాడు.




## మహేష్ బావ కూడా స్లో అయ్యాడే?



వైవిధ్యమైన కథలతో, విభిన్నమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సుధీర్ బాబు. ఒకప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన టాలెంటెడ్ హీరో కొంతకాలంగా సినిమాల విడుదలలో వేగాన్ని తగ్గించినట్లు కనిపిస్తోంది. రొటీన్ కమర్షియల్ జోనర్‌కు పరిమితం కాకుండా కంటెంట్ ఆధారిత చిత్రాలు .. ప్రయోగాత్మక స్క్రిప్ట్‌లను ఎంచుకోవడం వల్ల సుధీర్ సినిమాల మధ్య వ్యవధి పెరుగుతోంది. సుధీర్ బాబు కెరీర్‌ను పరిశీలిస్తే సినిమాల సంఖ్యను పెంచుకోవడం కంటే నాణ్యతకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. 'సమ్మోహనం', 'వి', 'హంట్', 'మా నాన్న సూపర్‌హీరో' వంటి చిత్రాల ద్వారా సుదీర్ బాబు నటనలో పరిణతిని చాటుకున్నారు. ప్రతి చిత్రంలోనూ కొత్తదనం ఉండేలా చూసుకోవడం, ఫిజికల్ మేకోవర్ అవసరమయ్యే పాత్రలను ఎంచుకోవడం వంటి కారణాల వల్ల ప్రీ-ప్రొడక్షన్ ..షూటింగ్ దశలోనే ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తోంది. కథల ఎంపికలో ఆయన చూపుతున్న ఆచితూచి అడుగులు వేసే విధానం కూడా సినిమాల స్పీడ్ తగ్గడానికి మరో ప్రధాన కారణం. ప్రేక్షకుల రుచులు వేగంగా మారుతోన్న తరుణంలో రొటీన్ కథలతో కాకుండా ప్రేక్షకులను ఆలోచింపజేసే భావోద్వేగాలకు గురిచేసే స్క్రిప్ట్‌ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఒక ప్రాజెక్ట్ నుంచి మరో ప్రాజెక్ట్‌కు వెళ్లేటప్పుడు ఆ పాత్రల మధ్య వైవిధ్యాన్ని స్పష్టంగా చూపించాలనే ఉద్దేశంతో సుదీర్ బాబు సుదీర్ఘ విరామాలను తీసుకుంటున్నారు. ఈ విధంగా సినిమాల విడుదలలో గ్యాప్ రావడం వల్ల బాక్సాఫీస్ వద్ద నిలకడపై కొంత ప్రభావం పడినప్పటికీ నటుడిగా ఆయన స్థాయి మాత్రం మరింత పెరుగుతోంది. భారీ బడ్జెట్ సినిమాలే కాకుండా? బలమైన భావోద్వేగాలు ఉన్న కథాంశాలతో వస్తున్న సుధీర్ బాబు ప్రయోగాలు విమర్శకుల ప్రశంసలను అందుకుంటున్నాయి. అయితే అభిమానులు మాత్రం తమ అభిమాన హీరోను తరచూ వెండితెరపై చూడాలని కోరుకుంటూ ఉంటారు. పరిశ్రమలో నిలదొక్కుకోవడానికి వేగమే కాకుండా విలక్షణమైన చిత్రాలతో తనకంటూ బ్రాండ్ క్రియేట్ చేసుకోవడం ముఖ్యం. సుధీర్ బాబు అనుసరిస్తున్న ఈ వ్యూహం భవిష్యత్తులో ఆయన్ని మరింత ప్రత్యేకమైన స్థానంలో నిల బెట్టడానికి దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తాత్కాలికంగా సినిమాల సంఖ్య తగ్గినప్పటికీ సుదీర్ బాబు ఎంచుకునే కథలు ప్రేక్షకులపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతున్నాయి. సుధీర్ బాబు సినిమాల వేగాన్ని తగ్గించడం అనేది యాదృచ్ఛికం కాదు. తన నటనకు పదును పెట్టుకుంటూ మరింత వైవిధ్యమైన చిత్రాలను అందించడానికి న తీసుకుంటున్న ఆలోచనాత్మక నిర్ణయమని చెప్పొచ్చు. రాబోయే రోజుల్లో సుదీర్ బాబు నుంచి రాబోయే ప్రాజెక్టులు మరింత వినూత్నంగా ఉంటాయని.. ఆయన కెరీర్‌కు మైలురాళ్లుగా నిలవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## ఇంకా తండ్రి జ్ఞాపకాల్లోనే కుమార్తెలు!



బాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న దిగ్గజ నటుడు ధర్మేంద్ర కుటుంబానికి సంబంధించి తాజాగా వెలువడిన వార్తలు సినీ వర్గాలను.. అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. దశాబ్దాల పాటు వెండితెరను ఏలిన మహానటుడి వ్యక్తిగత జీవితం ఆయన కుటుంబ సభ్యులపై చూపిన ప్రభావం ఎంతగా ఉందో? ఈ పరిణామాలు మరోసారి గుర్తు చేస్తున్నాయి. ముఖ్యంగా ధర్మేంద్ర కుమార్తెలు ఈషా డియోల్, అహానా డియోల్ తండ్రిని కోల్పోయిన భావన నుంచి ఇంకా పూర్తిగా బయటపడలేకపోతున్నారనే విషయం ఆలోచింపజేస్తోంది. ఈ విషయమై ప్రముఖ నటి, ధర్మేంద్ర సతీమణి హేమామాలిని ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. తమ కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక సంఘర్షణను పంచుకున్నారు. ఒక తండ్రిగా ధర్మేంద్ర కుటుంబానికి అందించిన తోడ్పాటు, ఇచ్చిన భరోసా ఎంతో వెలకట్టలేనిదన్నారు. ఆయన లేని లోటును పూడ్చడం మాటలతో సాధ్యం కాదని, ఆ శూన్యతను భరించడం పిల్లలకు ఎంతో కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెలబ్రిటీ హోదా ఉన్నప్పటికీ సాధారణ కుటుంబం వలే అనుబంధాల చుట్టూ తిరిగే వారి మానసిక స్థితి స్పష్టంగా కనిపిస్తోంది. తండ్రితో ఉన్న అనుబంధం అంటే ఇంట్లోని పెద్ద దిక్కును కోల్పోవడం మాత్రమే కాదు. అది వ్యక్తిగత ఎదుగుదలలో కీలకమైన మార్గదర్శకత్వాన్ని కోల్పోవడంతో సమానం. ఈషా డియోల్, అహానా డియోల్ తమ రంగాలలో నిలదొక్కుకున్నప్పటికీ కుటుంబ పరంగా తండ్రి నుంచి లభించే భరోసా ఎల్లప్పుడూ ప్రత్యేకంగా ఉంటుంది. ధర్మేంద్ర ఉనికి తమకు అందించిన మానసిక ధైర్యం మరెక్కడా దొరకదని ప్రస్తుతం ఆ జ్ఞాపకాలతోనే రోజువారీ జీవితాన్ని నెట్టుకొస్తున్నారని హేమామాలిని చెప్పుకొచ్చారు. ఫుల్ స్టాప్ పెట్టిన డైరెక్టర్ సమాజంలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ప్రముఖుల జీవితాల్లో కూడా ఇలాంటి సున్నితమైన భావోద్వేగాలు, అంతర్గత వేదనలు ఉంటాయనేది ఈ ఉదంతంతో మరోసారి రుజువవుతోంది. వెండితెరపై నవ్వులు పంచే నటుల వెనుక ఎన్నో వ్యక్తిగత కష్టాలు, కుటుంబ బాధ్యతలు, బరువైన జ్ఞాపకాలు ఉంటాయి. ధర్మేంద్ర లాంటి మహానటుడి నీడలో పెరిగిన పిల్లలకు ఆయన లేని లోటును జీర్ణించుకోవడం సులభమైన విషయం కాదు. కానీ కాలం మాత్రం ఎలాంటి గాయాన్ని అయినా? మాన్పించగలదు అన్నది అంతే వాస్తవం. కుటుంబ బంధాల విలువ ఎలాంటి పరిస్థితులలోనైనా చెక్కుచెదరకుండా ఉంటుందని ఈ సంఘటన నిరూపిస్తోంది. ఓ వైపు సినీ పరిశ్రమలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి శ్రమిస్తూనే.. మరోవైపు కుటుంబంలోని శూన్యతను భరించడం ఈషా, అహానాలకు పరీక్షా సమయమే. హేమామాలిని కుటుంబం పంచుకున్న ఈ అనుభవాలు ఒక సెలబ్రిటీ కుటుంబానికి మాత్రమే పరిమితం కాదు. ప్రతి కుటుంబంలోనూ తండ్రి పాత్ర ఎంత ప్రాముఖ్యమైనదో? చాటిచెబుతున్నాయి. జీవితంలో ఎన్ని విజయాలున్నా? కుటుంబ సభ్యుల మధ్య ఉండే ఆప్యాయతలు, అనురాగాలే అసలైన సంపద అని ఈ ఉదంతం బోధిస్తుంది. ధర్మేంద్ర జ్ఞాపకాలతో ముందుకు సాగుతున్న ఈషా , అహానాలు భావోద్వేగ సవాల్‌ను ఎదుర్కొని మరింత మానసిక స్థైర్యాన్ని కూడగట్టుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## అక్కడ బుకింగ్స్ జోరు, ఇక్కడ బేజారు

కోలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'జన నాయగన్' సినిమా విడుదలకు సిద్ధం అయింది. గత ఆరు నెలలుగా అదుగో, ఇదుగో అంటూ ఈ సినిమాను వాయిదా వేస్తూ వచ్చారు. మొదట సెన్సార్ ఇబ్బందుల కారణంగా విడుదల వాయిదా పడ్డ విషయం తెల్సిందే. తర్వాత విజయ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమాను విడుదల చేసేందుకు వీలు పడలేదు. ఇప్పుడు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అనే విషయం తెల్సిందే. దాంతో సినిమాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రిలీజ్‌కి రెడీ అయింది. సెన్సార్ బోర్డ్ నుంచి క్లియరెన్స్ రావడమే ఆలస్యం విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి ఎ సర్టిఫికెట్ వచ్చింది. ఇక సినిమాను ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్న విషయం తెల్సిందే. హెచ్ వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా చాలా ఆటుపోట్లను ఎదుర్కొని విడుదలకు సిద్ధం అయింది. తమిళనాడు రాజకీయాల వల్ల జన నాయగన్ బలి అయ్యిందని ఆ మధ్య జాతీయ మీడియాలోనూ కథనాలు వచ్చాయి. విజయ్ రాజకీయాల్లో ఉండటం వల్ల ఆయన ప్రత్యర్థులు సినిమాను విడుదల కాకుండా ప్రయత్నించారు అనేది అందరికీ తెలిసిందే. అసలు సినిమాను అప్పటి ప్రభుత్వం ఎందుకు విడుదల అడ్డుకుందా అని చాలా మందిలో ఆసక్తి ఉంది. అందుకే ఇప్పుడు విడుదల కాబోతున్న నేపథ్యంలో చూసేందుకు థియేటర్ల వద్ద క్యూ కట్టేందుకు రెడీ అవుతున్నారు. అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం అయిన గంటల్లోనే లక్షల కొద్ది టికెట్లు బుక్ కావడంను బట్టి చూస్తే జన నాయగన్ సినిమాకు ఉన్న క్రేజ్ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. తమిళనాడులోనే బిగ్గెస్ట్ స్టార్, అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న సూపర్ స్టార్ విజయ్ నటించిన చివరి మూవీ కావడంతో ఫ్యాన్స్ మాత్రమే కాకుండా రెగ్యులర్ ప్రేక్షకులు సైతం అడ్వాన్స్ బుకింగ్‌కి రెడీ అయ్యారని టాక్. కోలీవుడ్ ప్రేక్షకులు జననాయగన్ సినిమాను చూసేందుకు ఉవ్విల్లూరుతూ ఉంటే హిందీ, తెలుగు ప్రేక్షకులు మాత్రం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. హిందీలో ఈ సినిమాను భారీ ఎత్తున విడుదల చేయాలని నిర్మాతలు ప్రయత్నాలు చేశారు. కానీ విజయ్‌కి అక్కడ పెద్దగా క్రేజ్ లేదు, పైగా ప్రమోషన్ అసలు చేయలేదు. దాంతో సినిమాకు అక్కడ నామమాత్రంగానే బుకింగ్స్ జరుగుతున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం అయింది. కానీ ఇప్పటి వరకు పెద్దగా జోరు, జోష్ కనిపించడం లేదు. విజయ్ కి తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ ఉంది, పైగా ఇప్పుడు సీఎం అయ్యాడు కనుక ఆయన సినిమా అంటే తెలుగు ప్రేక్షకుల్లో ఆసక్తి ఉంటుంది. కానీ ఈ సినిమా విషయంలో మాత్రం అలా జరగలేదు. అందుకు కారణం ఇది రీమేక్ అనే విషయం ముందే రివీల్ అయింది. బాలకృష్ణ, అనిల్ రావిపూడి



కాంబోలో వచ్చిన భగవంత్ కేసరి సినిమాకు జన నాయగన్ రీమేక్ అనే విషయం అందరికీ తెలిసింది. జన నాయగన్ అడ్వాన్స్ సేల్ రికార్డ్.. తెలుగు సినిమాకు రీమేక్‌గా రూపొందిన జన నాయగన్‌ను మళ్లీ తెలుగులో విడుదల చేయాలని అనుకోవడం పెద్ద తప్పు అనే విషయం ను చాలా మంది ముందు నుంచి చెబుతూ వస్తున్నారు. అయినా కూడా విజయ్ ఇప్పుడు సీఎం కనుక ఆయనకు ఉన్న క్రేజ్ తో జన నాయగన్‌ను చూస్తారని నిర్మాతలు అనుకున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి సినిమాలను చూసే పరిస్థితి లేదని, పైగా ఇంతకు ముందు చూసిన సినిమాను మళ్లీ ఏం చూస్తాం అనుకున్నారో ఏమో కానీ తెలుగు ప్రేక్షకులు జన నాయగన్ అడ్వాన్స్ బుకింగ్‌ను పట్టించుకోవడం లేదు. దాంతో తమిళనాడులో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ జోరు కనిపిస్తూ ఉంటే, తెలుగు రాష్ట్రాల్లో, నార్త్ ఇండియాలో అడ్వాన్స్ బుకింగ్ మినిమం నమోదు కాలేదు. కొన్ని స్క్రీన్స్‌లో అసలు బుకింగ్ ప్రారంభం కాలేదని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలు, నార్త్ ఇండియాలో కలెక్షన్స్ రాకున్నా కేవలం తమిళనాడు వరకే అయినా జన నాయగన్ సినిమాకు భారీ వసూళ్లు నమోదు అయ్యే అవకాశం ఉంది. తమిళ ప్రేక్షకులు సెంటిమెంట్‌గా జన నాయగన్‌ను భావిస్తున్నారు. పాజిటివ్ టాక్ వస్తే తమిళ సినీ చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఈ సినిమా నిలిచే అవకాశాలు లేక పోలేదు అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Farmers Move to Delhi Against US Trade Deal As Protests Rock Capital



Shambhu: Thousands of protesting farmers move towards Delhi for Kisan Mahapanchayat amid massive student protests rock the capital city, on Tuesday. The Kisan Mahapanchayat is being conducted to protest the India-US trade deal. Haryana Police have erected barricades and placed cement blocks at the Shambhu border point on Tuesday morning. Punjab farmer leader Sarwan Singh Pandher accused the Nayab Singh Saini government of preventing them from proceeding towards Delhi. Carrying flags of their outfits, farmers from several places in Punjab gathered at the border point in the morning to head towards the national capital. A day-long "Kisan Mahapanchayat" is being organised at Kisan Ghat in Delhi under the banner of "Desh Bachao Morcha". Heavy police deployment was made at the Shambhu border point between Punjab and Haryana, and the bridge over the Ghaggar river was fenced to stop the farmers.

Farmer leaders had earlier said that participants from several places, including those in Punjab and Haryana, would take part in the Mahapanchayat. As part of the plan, hundreds of farmers from across Punjab planned to travel to Delhi in buses. Pandher said they wanted to proceed peacefully to Delhi, but the Haryana government was stopping them at the Shambhu border. Speaking to reporters, Pandher alleged that this exposed the "true face" of the Haryana chief minister, who frequently visits Punjab and makes tall promises to people there.

He added that farmers want the proposed India-US trade agreement to be completely scrapped. Bharatiya Kisan Union (Shaheed Bhagat Singh) leader Tejveer Singh said the Haryana Police has sealed the Shambhu border point without any prior notice. The farmers' convoy departed from Gurdwara Sri Fatehgarh Sahib on Tuesday morning. More than a thousand farmers had spent Monday night at the sarai (pilgrims' inn) of the gurdwara. From the gurdwara, they reached Madhopur, near Sirhind on the GT Road, and then proceeded towards Shambhu. In Haryana's Kurukshetra, farmers claimed that they were stopped near Jyotisar. In view of the farmers' protest, Haryana Police has issued a traffic advisory to avoid delays and inconveniences. The advisory asked commuters to take the Ambala Cantonment-Chandigarh-Lalru-Dera Bassi-Zirakpur route to go to Punjab. Those going to Delhi from Punjab can take the Rajpura-Lalru-Dera Bassi-Zirakpur-Ambala Cantonment route, it said. On Monday, Bharatiya Kisan Union (Charuni) chief Gurnam Singh Charuni was detained by police in Kurukshetra while he was heading to Delhi for the Mahapanchayat. The outfit's spokesperson, Prince Waraich, claimed that the Haryana Police had been detaining a large number of the outfit's workers to prevent their participation in the protest. Farmers have been strongly opposing the India-US trade deal, claiming that it would adversely impact the country's farming sector. They claimed that the proposed trade deal would allow cheaper agricultural imports into India, affecting domestic farm incomes and the country's agricultural economy. This would adversely affect farmers, agricultural labourers, livestock rearers, small traders and micro industries, they said. The farmers said that the proposed agreement would not be limited to a few commodities but several, including agriculture, dairy, industry, digital trade, e-commerce, government procurement, intellectual property rights, and the services sector. Demanding immediate intervention by the Centre, farmers urged it to abandon the proposed trade deal and safeguard the interests of farmers and the common people. In February 2024, similar barricading was carried out when farmers had given a call to go to Delhi to press the Centre for a legal guarantee for the Minimum Support Price of their crops.

## PM Modi Announces Ex Gratia After Sikkim Tunnel Collapse



Prime Minister Narendra Modi on Tuesday spoke to Sikkim Chief Minister Prem Singh Tamang and took stock of the situation arising out of a tunnel collapse in Namchi district.The PM announced an ex gratia of Rs 2 lakh for the families of those killed and Rs 50,000 for the injured. Eight workers were killed after the tunnel that was under construction collapsed following a landslide on July 20, Tamang announced earlier on Tuesday.

"Anguished by the loss of lives due to the collapse of an under-construction tunnel in Namchi, Sikkim. I extend my deepest condolences to the bereaved families. I pray that those injured recover at the earliest," Modi said in a post on X. The prime minister said an ex gratia of Rs 2 lakh will be given to the next of kin of each deceased and Rs 50,000 will be given to those injured in the incident from the Prime Minister's National Relief Fund.

Tamang said following the tragic incident at the NHPC Teesta Stage VI Hydroelectric Project tunnel at Samardung, the PM spoke with him to enquire about the situation and the ongoing rescue operations. "His words of concern and compassion for the affected workers and their families, along with his assurance of every possible assistance from the Government of India, have provided immense strength and reassurance to the people of Sikkim during this difficult hour," the CM said in a post on X.

He said National Disaster Response Force, State Disaster Response Force, Sikkim State Disaster Management Authority, district administration, local police, medical teams from Rangpo PHC and the local community are working tirelessly and in close coordination to support the rescue efforts and provide all possible assistance to those affected. "On behalf of the people of Sikkim, I express my heartfelt gratitude to the Hon'ble Prime Minister for his unwavering support, thoughtful concern, and steadfast solidarity with our State in this moment of grief. We deeply value his continued guidance and the Government of India's commitment to standing with Sikkim in every possible way," Tamang said.

## Rahul Gandhi Demands Parliament Debate on NEET Brutality



Leader of Opposition Rahul Gandhi along with some opposition MPs met Lok Sabha Speaker Om Birla on Tuesday and urged him to allow a discussion in the House on the "brutality unleashed" on students and the government's "complete lack of accountability" for the examination crisis.Besides Gandhi, SP's Dharmendra Yadav, Shiv Sena (UBT's) Arvind Savant, RSP's N K Premchandran, among others, met the Speaker in his office before the House proceedings began.

In a post on X, Gandhi said, "Met the Hon'ble Lok Sabha Speaker today along with MPs of the Opposition. Our demand is simple: Parliament must have a detailed discussion on the brutality unleashed on students yesterday and on the government's complete lack of accountability for the examination crisis." Students were beaten for asking legitimate questions about their own future, Gandhi said. If Parliament cannot discuss the future of India's youth, what is it for, he asked.

"The Opposition will not let this be buried. We will ensure that the students' voice will be heard on the streets, and in Parliament," Gandhi said. Congress whip in the Lok Sabha Manickam Tagore said Gandhi along with some other opposition MPs met Birla and sought a discussion on the "attack on students" on Monday during the protest against the paper leak issue. "We are demanding that Home Minister Amit Shah comes to the House and replies on this," he said.

Earlier, INDIA bloc floor leaders met in the chamber of Leader of Opposition in the Rajya Sabha Mallikarjun Kharge before the start of the second day of Parliament's Monsoon Session and deliberated on the opposition's strategy. Besides Kharge, Congress Parliamentary Party chairperson Sonia Gandhi, the Leader of Opposition in the Lok Sabha, Congress general secretaries Jairam Ramesh and K C Venugopal, Samajwadi Party's Dharmendra Yadav, NCP (SP)'s Supriya Sule, Shiv Sena (UBT)'s Sanjay Raut, JMM's Mahua Maji, CPI(M)'s John Brittas and P Santhosh Kumar, among others, attended the meeting.

Opposition protests over the NEET paper 'leak' issue stalled proceedings in both Houses on the opening day of the Monsoon Session on Monday, as chaos reigned outside with protesters led by CJP breaking barricades to reach near the Parliament complex to press for Education Minister Dharmendra Pradhan's resignation. Lok Sabha and Rajya Sabha saw multiple adjournments during the day as opposition MPs raised slogans, showed placards demanding discussions on the NEET paper leak and also on alleged donation theft at Ram temple. In Rajya Sabha, Kharge rose to speak on the NEET-UG 2026 paper leak, saying the issue concerned the future of lakhs of students.

## Shiv Sena (UBT) Moves SC Against Speaker Nod on 6 MPs Merger with Shinde



The Shiv Sena (UBT) on Tuesday moved the Supreme Court challenging Lok Sabha Speaker Om Birla's approval to the merger of its six MPs with the Shiv Sena led by Maharashtra Deputy Chief Minister Eknath Shinde. Senior advocate Devadatt Kamat, appearing for the Shiv Sena (UBT), mentioned the matter before a bench of Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and Vipul M Pancholi. Kamat urged the bench that the plea be listed for hearing on Wednesday.

"We will see," the CJI said. Kamat told the bench that on July 18, the Speaker gave approval to the merger of six Shiv Sena (UBT) MPs with the Shiv Sena led by Shinde. "The Speaker has recognised the merger (of six MPs)," he said, adding that this has become a national phenomenon as MPs are merging with those against whom they had contested and won the elections. Ahead of the Monsoon Session, Birla on July 18 approved the merger of six Shiv Sena (UBT) MPs with the Shiv Sena led by Shinde. PTI ABA SJK

## Five Dead After River Rescue Attempt Turns Tragic in Ohio

Five people have died on a river in Ohio after several of them went into the water to help another person who was struggling to swim, authorities said Monday. A motorist called 911 after spotting a frightened child who had been with the group and was running on a nearby road, Delaware County Sheriff Jeffrey Balzer said at a news conference Monday. Two children under age 10 have been placed in the care of family services, the sheriff said, including the child who ran for help.

The group had gathered Sunday along the Scioto River in the Columbus suburb of Powell when one of them went into the river to go swimming. "And that's when the tragedy started to occur," Balzer said, as the others who jumped in to help also began struggling. Rescue crews searching the water on Sunday found two women, who were pronounced dead at a hospital, Balzer said. The bodies of three men were found in the river on Monday, said Tracy Whited, a spokesperson for the Delaware County Sheriff's Department. The tragedy occurred two days after five members of a family were killed in southern Utah after a flash flood swept through canyons during a hiking trip.



## డ్వాక్రా “ వి. ఒ. ఎ” చదరం వెంకటలక్ష్మి పోర్జరీ సంతకాలతో ఆర్థిక లావాదేవీలు బాగోతం

### పట్టించుకోని అధికార్లు



గోకవరం జూలై 21 ( జి ఎస్ బి వార్త) : గోకవరం న్యూస్ ఎంతో ప్రతిష్టాత్మకమైన విధి విధానాలతో ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పేదరికానికి దిగువున ఉన్న పేద కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ఒక ప్రక్క ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ రాష్ట్రంలో “యస్. హెచ్ . జి” ల ద్వారా కోట్లాది రూపాయలను మహిళల ఖాతాల్లో జమచేసి వారియొక్క పురోగతిని దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థిక, సాంఘిక, అసమానతలు తొలగించి ప్రతీ పేద మహిళా తన కుటుంబాన్ని ఆర్థికంగా తీర్చుదిద్దుకోవాలనే ప్రభుత్వ ఆలోచనను ప్రక్కన పెట్టి “వి. ఒ ఎ” చదరం వెంకటలక్ష్మి గుమ్మల్లదొడ్డి “గవరపేట “ మహిళా లబ్దిదారులను బెదిరిస్తూ, మానసికంగా వేదిస్తూ,మహిళా గ్రూపు సమావేశం, సభ్యుల అంగీకారం, తీర్మానాలు లేకుండా వారి సంతకాలను పోర్జరీ చేసి గ్రూపు సభ్యుల ప్రమేయం లేకుండా ఆమె ఇష్టానుసారంగా వారి ఖాతాలను బ్లాకు చేయించడం, వారిని బెదిరించి డబ్బులు గుంజడం, ఎవరైనా గ్రూపులో సభ్యులు నిలదీస్తే వారిని గ్రూపులోనుండి తీసివేయడం లేదా వారంతటా వారే గ్రూపునుండి బయటకు వెళ్లిపోయేలాగా మానసిక ఒత్తిడికి గురిచేయడం లాంటి జరుగుతున్నాయని పలువురు డ్వాక్రా గ్రూపు సభ్యులు వాపోయారు. గ్రూపు సభ్యుల ఖాతాలను బ్లాకు చేయడం వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతరత్రా ఆర్థిక లావాదేవీలను జరుపుకోలేక అనేక ఇబ్బందులకు గురియ్యామని, చివరకు కోరుకొండ యూనియన్ బ్యాంకు ను సందర్శించి వారి గోడు బ్రాంచ్ నేనేజరు రాజేంద్రప్రసాద్ గార్కి ఆమె చేస్తున్న అకృత్యాలను డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులు వివరించి బ్లాకైనా వారి వారి ఖాతాలను పునరుద్దరించాలని బాధిత డ్వాక్రా మహిళలు వేడుకున్నారు. ఈ విషయాలను గోకవరం “యస్. హెచ్. జి “ డ్వాక్రా అధికారులు మేల్కొని తగు విచారణ జరిపి పోర్జరీల బాగోతం బయట పెట్టి ఇబ్బందులు పడుతున్న గుమ్మల్లదొడ్డి “గవర పేట” డ్వాక్రా మహిళా సంఘాలకు న్యాయం చేయాలని, చదరం వెంకటలక్ష్మి బారినుండి కాపాడాలని, ఆమెను “వి. ఒ. ఎ “ గా కొనసాగకుండా ఆమె ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని డ్వాక్రా మహిళలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో బీశెట్టి వరలక్ష్మి (గ్రూపు ప్రెసిడెంట్), అనుపోజు సరస్వతి (సెక్రటరీ ), ఆడారి మంజు, సూరిశెట్టి నాని, అబ్బిరెడ్డి చిన్ని (గ్రామ ఉపసర్పంచ్), సూరిశెట్టి రామారావు, సూరిశెట్టి సంధ్యా, సూరిశెట్టి మహాలక్ష్మి తదితర బాధిత డ్వాక్రా గ్రూపు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## నరసాపురం, గ్రామంలో మన ఊరు - మన ఎమ్మెల్యే..



కోరుకొండ జూలై 21 (జిఎస్ బి వార్త): రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కొరుకొండ మండలం, నర్సాపురం గ్రామంలో విస్తృత పర్యటన నేరుగా గ్రామ సచివాలయానికి చేరుకుని ప్రజల నుండి అర్జీల స్వీకరణ అభివృద్ధి పనుల్లో నాణ్యతలో రాజీ పడేది లేదని అధికారులకు స్పష్టం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సుపరిపాలనను ప్రతి ఇంటికి చేరువ చేయడమే లక్ష్యంగా, రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, గౌరవ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు “మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట” కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఈ రోజు కొరుకొండ మండలం, నర్సాపురం గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ‘గ్రామాభివృద్ధే - రాష్ట్రాభివృద్ధికి పునాది’ అనే నినాదంతో, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ఆయన నేరుగా గ్రామ సచివాలయానికి చేరుకున్నారు.గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విద్య, వైద్యం, త్రాగునీరు, వ్యవసాయం, సంక్షేమ పథకాలు వంటి వివిధ అంశాలపై ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులను మౌలిక వసతుల కల్పనపై స్థానిక ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో తనకాల నాగేశ్వరరావు, అడపా వీరబాబు, నరసాపురం జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ ప్రగడ జోగారావు, సత్రం చైర్మన్ మట్ట నాగేశ్వరరావు, పి.డి.వి ప్రసాద్, దాకారపు సతీష్, ఇంటి దుర్గాప్రసాద్, తాతాజీ, తేజ, చదువు శ్రీను, నారాయణ, కార్యదర్శి బత్తుల సురేష్ బాబు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన్యం జిల్లాకు రెండు కుంకీ ఏనుగులు

**ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో గుచ్చిమి క్యాంపుకు తరలించేందుకు ఏర్పాట్లు**

**పలమనేరు శిబిరంలో అటవీ శాఖ సన్నాహాలు పూర్తి**

**ఒడిశా సరిహద్దు గ్రామాల ప్రజలకు అడవి ఏనుగుల బెడద నుంచి ఉపశమనం**





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రెండు కుంకీ ఏనుగులను పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ముసలమడుగు క్యాంపు నుంచి వీటిని పార్వతీపురం మన్యం జిల్లాలోని గుచ్చిమి క్యాంపుకి తరలించనున్నారు. పవన్ కళ్యాణ్ చొరవతో అడవి ఏనుగుల బెడదతో దీర్ఘకాలంగా పడుతున్న ఇబ్బందుల నుంచి పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలకు ఉపశమనం కలగనుంది. ఉపముఖ్యమంత్రివర్యుల సూచనతో రాష్ట్రంలోని నానియాల్ ఏనుగుల శిబిరంలో ప్రత్యేక శిక్షణ పొందిన జయంత్ అనే కుంకీతో పాటు కర్ణాటక నుంచి తీసుకువచ్చిన అభిమన్యుని పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించేందుకు అటవీ అధికారులు సిద్ధం చేశారు. ఈ రెండూ... మానవ--ఏనుగు సంఘర్షణ నియంత్రణ కార్యక్రమాల్లో అత్యంత అనుభవం కలిగిన కుంకీ ఏనుగులు. ఇటీవల కాలంలో అభిమన్యు, జయంత్ లు ఆరు మేజర్ ఆపరేషన్లలో భాగస్వామ్యమై విజయవంతంగా పూర్తి చేశాయి. ఇటీవల పలమనేరు సమీపంలో ఒంటరి మగ అడవి ఏనుగుని బంధించిన ఆపరేషన్ లో ఈ రెండు కుంకీలు అత్యంత కీలకంగా వ్యవహరించాయి. రెండింటి మధ్య సమన్వయం, ఆపరేషన్లలో పనితీరు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా సరిహద్దులకు ఒడిశా రాష్ట్రం నుంచి అడవి ఏనుగుల గుంపులు పదే పదే తరలివస్తున్నాయి. వ్యవసాయ భూముల్లో చొరబడి పంటలను నాశనం చేయడంతో పాటు గ్రామాల మీద పడి విధ్వంసం సృష్టిస్తున్నాయి. అడవుల విభజన, అటవీ ఆవరణ తగ్గడం, ఆహారం, నీటి కొరత తదితర సమస్యల కారణంగా తరచూ అడవి ఏనుగులు ఒడిశా సరిహద్దుల నుంచి మన్యం జిల్లాకి చెందిన గ్రామాల్లో చొరబడుతున్నాయి. మన్యం జిల్లాలో ఏనుగుల బెడద నివారణకు ఒడిశా ప్రభుత్వంతో చర్చించి, తిరిగి మళ్లింపు చర్యలు చేపట్టడంతోపాటు ఆ రాష్ట్రం నుంచి కుంకీ ఏనుగులను కూడా తీసుకురావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. అంతకంటే ముందు తక్షణ ఉపశమన చర్యల్లో భాగంగా మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్న రెండు కుంకీలను పలమనేరు నుంచి గుచ్చిమి క్యాంపుకి తరలించాలని ఆదేశించారు. గుచ్చిమి క్యాంపు నుంచి ఈ రెండు ఏనుగుల సహాయంతో సమస్యాత్మక ప్రాంతాల్లో సంఘర్షణల నియంత్రణ చర్యలు చేపడతారు. వీటితోపాటు సౌర కంచెల నిర్మాణం, ఏనుగులను నిరోధించేందుకు వీలుగా కందకాలు తవ్వడం, నీటి వనరుల అభివృద్ధి, ఏఐ ఆధారిత పర్యవేక్షణ, డ్రోన్ నిఘా, హనుమాన్ ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను అందుబాటులో ఉంచి, సమస్య తీవ్రత ఉన్న గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లాంటి చర్యలు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అమలు చేయనున్నారు.

## ప్రతి ఇంటి నుంచీ చెత్త సేకరణ తప్పనిసరి

**కాలువల్లో చెత్త వేస్తే 3 హెచ్చరికలు.. నాలుగోసారి కఠిన చర్యలు**

**శానిటేషన్‌లో నిర్లక్ష్యం సహించం: జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ స్పష్టీకరణ**



కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : కాకినాడ నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థను పూర్తిస్థాయిలో గాడిలో పెట్టేందుకు రాబోయే సోమవారం నుంచి 100 శాతం డోర్-టు-డోర్ (ఇంటింటికీ) చెత్త సేకరణను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.నగరంలోని స్మార్ట్ సిటీ కార్యాలయంలో కార్పొరేషన్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ ఖ.ఎ. సుధాకర్, ఇతర ఉన్నతాధికారులు, శానిటేషన్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రజాభిప్రాయ సర్వేలో 19వ స్థానంపై ఆందోళన స్మార్ట్ సిటీగా గుర్తింపు పొందిన కాకినాడ నగరం, ఇటీవల నిర్వహించిన పారిశుద్ధ్య ప్రజాభిప్రాయ సర్వేలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 19వ స్థానంలో నిలవడం ఆందోళనకరమని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలు లేదా పరికరాల కొరతను సాకుగా చూపుతూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. 100% ఇంటింటికీ చెత్త సేకరణ: సోమవారం నుంచి ఒక్క ఇంటినీ వదలకుండా ప్రతిరోజూ డోర్-టు-డోర్ చెత్త సేకరణ చేపట్టాలి. బహిరంగ ప్రదేశాలు, కాలువల్లో చెత్త వేసేవారికి మొదటి 3 సార్లు అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తారు.నాలుగోసారి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటారు. అవసరమైతే కనెక్షన్ల ద్వారా నీటి సరఫరా నిలిపివేత వంటి చర్యలు కూడా ఉంటాయి.నగరంలోని అన్ని కాలువలను వారానికి కనీసం ఒకసారి శుభ్రం చేసి, ఆ వ్యర్థాలను అదే రోజు తరలించాలి. వార్డు శానిటేషన్ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తమ పరిధిలోని పారిశుద్ధ్య పరిస్థితిని పర్యవేక్షించాలి.నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం కేవలం కార్పొరేషన్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి, చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా శానిటేషన్ సిబ్బందికే అందించాలి. ఈ సమీక్షా సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, వెంకట్రావు, డాక్టర్ పృథ్వీ చరణ్, కనకరావు, శానిటేషన్ అధికారులు మరియు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాపురం బీజేపీ అధ్యక్షుడు సస్పెన్షన్



పెద్దాపురం, జూలై 21, జి ఎస్ బి వార్త : పెద్దాపురం పట్టణ బీజేపీ అధ్యక్షుడు బొలిశెట్టి రాంకుమార్ సస్పెన్షన్ చేస్తూ బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘిస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినందున పెద్దాపురం పట్టణ బిజెపి అధ్యక్షులు బొలిశెట్టి రాంకుమార్ ను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పార్టీ బాధ్యతల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు మంగళవారం విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అత్యంత పారదర్శకం గా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -2026(సర్) ప్రక్రియలో భాగంగా జిల్లాలోరూపొందించనున్న ఓటరు జాబితాను అత్యంత పారదర్శకంగా,దోషరహితంగా సిద్ధం చేసేందుకు సహాయ, సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి,ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -సర్ కార్యకలాపాలు,పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్,కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన వంటి అంశాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్..రాజకీయ పార్టీలు ప్రతినిధులకు వివరాంచారు.ఈ కార్యక్రమాలు అన్ని సజావు గా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ ఈ నెల 24 వరకు పొడిగించిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న 07 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూరు శాతం ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ ప్రక్రియ పూర్తయిందని,88.05 శాతం ఎన్యూమరేషన్ పత్రాలు, డిజిటలేషన్ ప్రక్రియ పూర్తయిందని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,50,811మంది ఓటర్లుగా నమోదైయ్యాన్నారు.సర్ ప్రక్రియ కింద ప్రతి ఇంటికి బీఎల్వోలు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియ సజావుగా సాగడం లో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన సహకారానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.జూలై 24 అనంతరం పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లా లో ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణన లోకి తీసుకుని పునర్వవస్థీకరణ,కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగు తుందని తెలిపారు.పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనంలోకి మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు.హేతుబద్దీకరణ లో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు ఉండేలా జిల్లా లో కొత్తగా 184 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని,వీటిపై తమ సలహాలు సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.జూలై 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28 లోగా పరిష్కరించి అక్టోబర్ 03న తుది ఓటరు జాబితాను ప్రచురించడంజరుగుతుందని వివరించారు.ఈ ఓటరు జాబితాను అత్యంత పారదర్శకంగా,తప్పులు లేకుండా, నిష్పక్షపాతంగా రూపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు... ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్బారపు అప్పారావు (బిఎస్పి), చోడిశెట్టి రమేష్ (బీజేపీ), కణం ప్రసాద్ రావు (సీపీఎం), పోలిశెట్టి శ్రీనివాసు(ఐ.ఎన్.సీ), గదుల సాయి బాబా (టిడిపి), అడబాల సత్యనారాయణ (జనసేన)రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ)ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం, డీటీ తేజ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ...! నియోజకవర్గ అభివృద్ధిపై సమగ్ర చర్చ

సామర్లకోట, జూలై 21, జి ఎస్ బి వార్త : సామర్లకోట - పెద్దాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేందిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగునీరు, విద్య, గృహనిర్మాణాలు, పట్టణ సుందరీకరణ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దాపురం రూరల్ మండలంలోని ఆనూరు--కొండపల్లి గ్రామం వరకు పుష్కర కాలువను పొడిగించి సాగునీరు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో 10 అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెద్దాపురం--సామర్లకోట పట్టణాల సుందరీకరణకు సంబంధించి ఏడీబీ రోడ్‌లోని పెద్దాపురం జంక్షన్ రౌండబౌట్‌ను ఆధునికీకరించి అభివృద్ధి చేయడంతో పాటు, సామర్లకోట నూతన ఫ్లైఓవర్ కింద ఉన్న ఖాళీ స్థలాన్ని పచ్చదనంతో కూడిన ప్రజా ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అనుమతులు మంజూరు



చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ రెండు ప్రతిపాదనలపై సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే సామర్లకోట మండలం అచ్చంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రహ్మానందపురం పీఎంఏవై (గ్రామీణ) 2.0 హౌసింగ్ లేఅవుట్‌లో 1,802 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. దీనిపై కూడా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా అభివృద్ధి, సాగునీరు, తాగునీరు, గృహనిర్మాణాలు, పట్టణ సుందరీకరణ వంటి అంశాలకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే చినరాజప్ప కోరగా, అన్ని ప్రతిపాదనలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా అమలు దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరేందిర ప్రసాద్ హామీ ఇచ్చారు.

## కుడుపూడి సత్తిబాబు ఆర్థిక చేయూత

**రాజమహేంద్రవరం, జూలై 21 :** రాజమహేంద్రవరం నగరంలోని స్థానిక 3వ వార్డు రాజేంద్రనగర్‌కు చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త ధవలేశ్వరం పూర్ణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడుపూడి సత్తిబాబు గారి దృష్టికి వచ్చింది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని, రూ.5,000 విలువచేసే మందులను అందించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అవసరమైన వారికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. సీఎం చంద్రబాబు గారి స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సత్తిబాబు గారు అందించిన సహాయానికి ధవలేశ్వరం పూర్ణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో కరోనా, వర్షాకాల వ్యాధులపై ప్రజలకు అవగాహన

అడ్డతీగల,(జిఎస్‌బి వార్త):జూలై 21 : స్థానిక అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో కరోనా వైరస్, వర్షాకాల అంటువ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్న పిల్లల డాక్టర్ హర్ష మాట్లాడుతూ, వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జలుబు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం, ముందస్తు జాగ్రత్తల ప్రాముఖ్యతను వివరించారు. ఆసుపత్రి కౌన్సిలర్ వాసు మాట్లాడుతూ, కరోనా పూర్తిగా అంతరించిపోలేదని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలను పాటించాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని కరోనా కేసులు ఉన్నప్పటికీ,తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళల భద్రతపై అవగాహన సదస్సు



కాకినాడ సిటీ జూలై 21 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జి.ఎం.సి. బాలయోగి మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత మరియు గుడ్ టచ్--బ్యాడ్ టచ్ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. నాగ దుర్గారావు నేతృత్వంలో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీఐ ఎం. నాగ దుర్గారావు మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ మోసాల పట్ల విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు , లింక్‌లను క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద ఆన్‌లైన్ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థినులు, ముఖ్యంగా చిన్న పిల్లలు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' తేడాలను తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా లేదా అనుమానాస్పదంగా తాకినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఆపద సమయంలో తక్షణ సహాయం కోసం 112 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులలో చిన్నతనం నుంచే సైబర్ నేరాలు, బాలల రక్షణ మరియు మహిళల భద్రతపై స్పష్టమైన అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి తండ్రి సత్యం ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు



రామచంద్రపురం, (జి ఎస్ బి వార్త ): ఇటీవల కాలంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వాసంశెట్టి సత్యం గారు సర్జరీ చేయించుకున్నారని తెలిసి వారి ఆరోగ్యం బాగుండాలని వారు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి ప్రజలకు మరింత సేవల్ని అందించాలని మనసారా కోరుకుంటూ రాజగోపాల్ సెంటర్ లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ భక్త వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని సత్యం గారికి వారి స్వగృహంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 7,8 9,10,11 వార్డుల జనసైనికులు మరియు పట్టణ జనసేన నాయకులు అక్కిరెడ్డి శ్రీనివాస్, తాడిమల్ల సత్తిబాబు, దొడ్డ దుర్గాప్రసాద్, పడాల బాబి, ఆరంకోటి ఆనంద్, చిక్కం శ్రీను, కుంచే పోతురాజు, ఏనుగు వంశీ ప్రకాష్ మరియు తెలుగుదేశం నాయకులు పడాల శ్రీనివాస్ మరియు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బి పిహెచ్సి వైద్యుల సంఘం నూతన కమిటీకి అభినందనలు



కాకినాడ, జూలై 21:(జిఎస్ బి వార్త) రాష్ట్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం కాకినాడ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి కె అనితను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన సంఘం ఎన్నికల్లో జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన బి మౌనిక ఆధ్వర్యంలో కార్యదర్శి ఎస్ఎస్ రాజీవ్ కుమార్, కోశాధికారి యువకిశోర్, ఉపాధ్యక్షులు సిహెచ్ భావ్యశ్రీ,, కెవి నరేష్, సంయుక్త కార్యదర్శులు ఎస్ ఇందిర, ఎన్ పరదేశ్ తదితరులు డీఎంహెచ్‌వోను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు డీఎంహెచ్‌వో అనిత శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో సంఘం సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. సంఘం ప్రతినిధులు శాఖకు తమ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# న్యాయవాదుల గుమస్తాల సంఘం

కాకినాడ సిటీ.(జిఎస్ బి వార్త) : కాకినాడ న్యాయవాదుల గుమస్తాల సంఘం కార్యాలయంలో దాతలు అడ్వకేట్స్ కె.వి భద్ర రావు, శ్రీవాణి శ్రీ హర్ష ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ఫిల్టర్ ను కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ అడ్వకేట్ ఏలూరు సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు,



# వందలాది మహిళ భక్తులచే కుంకుమ పూజలు...

ఆలయంలో పలువురు ప్రముఖులు పూజలు





పెద్దాపురం, జూలై 21, జి ఎస్ బి వార్త : పెద్దాపురం శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాస జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా జరిగాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కె విజయలక్ష్మి ఆధ్వర్యంలో వందలాదిగా మహిళా భక్తులు పాల్గొనగా లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మహిళా భక్తులచే ఈ పూజలను జరిపించారు. ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.

పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని మంగళవారం జిల్లా పరిధిలోని పలువురు ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. తలుపులమ్మ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు, అన్నవరం దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విశ్వనాధుల సత్యనారాయణ, దేవాదాయశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్, 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎస్ సరస్వతి, దేవాదాయ శాఖ ఏఈ శివ, కాకినాడ అటవీ శాఖ అధికారి, ప్రజా ప్రతినిధులు పంతం నెహ్రూ, నూనె రామారావు కుటుంబాలు, పట్టణానికి చెందిన మండవిల్లి శ్రీనివాస్ ముత్యాలు కుటుంబం, పెదపూడి శంకర్రావు కుటుంబం మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారి అమ్మవారి చిత్రపటాన్ని ప్రత్యేక ప్రసాదాలను అందజేసి ఆలయ పండితులచే పండిత ఆశీర్వచనాలను అందజేశారు. అలాగే ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, సిబ్బంది సేవలను అందించారు.

# పుష్కర పనులకు రెండు రోజులలో నివేదికలు అందించండి

జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ .



కాకినాడ జూలై 21:(జిఎస్ బి వార్త) : జిల్లాలో సుమారు 21 శాఖలకు సంబంధించి పుష్కరాల ప్రతిపాదిత పనులను సవరించిన అంచనాలతో నివేదికలు రెండు రోజులలో సమ ర్పించాలని జిల్లా స్థాయి అధికారులకు జిల్లా జా యింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సూచించారు... రాబోయే పుష్కరాల నిర్వహణ, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వ ర్యంలో చేపట్టాల్సిన సివిల్ పనుల అంచనాల రూపకల్పన, నిధుల కేటాయింపు, కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన అంశాల పురోగతిపై వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న,పుష్కరాల ప్రత్యేక అధికారి వీర పాండ్యన్ తో కలిసి మంగళవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధిపతులు జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స సమావేశం ద్వారా ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చిం చారు. వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రెవెన్యూ అధికారి డాక్టర్ టి తిప్పే నాయక్, సంబంధిత జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల ప్రత్యేక అధికారి వీర పాండ్యన్ ?24వ తేదీ నాటికి కార్యాచరణ నివేదికలు సిద్ధం చేయాలని సూచించారని ఆ ప్రకారం కామన్ ప్రొఫార్మాలో నివేదికలు 24వ తేదీ నాటికి రూపొందించిసమర్పించాలని ఆదేశించారు . ఈనెల 28న రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు పుష్కరాల ఏర్పాట్లు,నిర్వహణపై రాష్ట్ర స్థాయి సమీక్ష నిర్వహించ నున్న నేపథ్యంలో నివేదిక లు త్వరితగతిన సమర్పిం చాలని ఆదేశించారు... జిల్లాలో 21 ప్రధాన శాఖలలో రూ. 15.5 కోట్లతో 81 పనులను ప్రతిపాదించినట్లు వెల్లడిం చారు.సీతా నగరం మండలం ముని కూడలి గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆలోచనల కు అనుగుణంగా నిర్మించిన మోడల్ ఘాటు నమూనా తో జిల్లాలో ఒక మోడల్ ఘాటు పంచాయతీ రాజ్ విభాగం ద్వారా నిర్మిం చాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఐదు ప్రధాన స్నాన ఘట్టాలు, ప్రధాన గోదావరి కాలువల వెంబడి 82 స్నాన ఘట్టాలు ఉన్నాయన్నారు. ?రాబోయే పుష్కరాల నిర్వహణ, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యం లో చేపట్టాల్సిన సివిల్ పనులకుసంబంధించి ఆర్థిక శాఖ నుండి నిధులు మంజూరు అయ్యాయని సివిల్ పనులకుసంబంధించి సమయం తక్కువగా ఉన్నందున వాటిని వెంటనే టెండర్లు పిలిచి ప్రారం భించాలని ఆదేశించారు.?కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి ముందుగా నిర్దేశించిన కామన్ ప్రొఫార్మా లో యాక్షన్ ప్లాన్ తో పాటు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కచ్చితం గా రూపొందించి సమర్పించాలన్నారు. సివిల్ వర్కుల కు సంబం ధించిన సవరించిన అంచనాలను సమగ్రంగాసమర్పించాలన్నారు. 21 ప్రధాన శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సమగ్రంగా రూపొందించి సమర్పించాలన్నారు. గతంలో గౌరవ ముఖ్య మంత్రి నిర్వహించిన సమీక్షల్లో సూచించిన కీలక అంశాలపై సంబంధిత శాఖలు ఇప్పటి వరకు తీసుకున్న చర్యల కు సంబంధించిన నివేదికలను తక్షణమే పంపాలన్నారు.

# తాళ్లపాలెం అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం



నిడదవోలు(జిఎస్ బి వార్త): నాలుగు రోజుల రాజస్థాన్, న్యూఢిల్లీ పర్యటనలను దిగ్విజయంగా ముగించుకుని నిడదవోలు క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గ సమస్యలపై వెంటనే సమీక్ష చేపట్టారు.గత కొన్ని రోజులుగా తాళ్లపాలెం అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిపోతున్న వర్షపు నీటి సమస్యపై సంబంధిత అధికారులతో మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్షపు నీటిని వెంటనే బయటకు తోడేసేందుకు అవసరమైన మోటార్లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర ప్రాంతాల చేలు, కాలువల నుండి నీరు బ్రిడ్జిలోకి చేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, నీరు సజావుగా బయటకు వెళ్లేలా పైప్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. తాడేపల్లిగూడెం వెళ్లే మార్గంలో ప్రయాణికులు, వాహనదారులకు రాకపోకల ఇబ్బందులు లేకుండా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఇటీవలే ముంబయి పర్యటనలో ఉన్న సమయంలో కూడా మంత్రి దుర్గేష్ వీడియో కాల్ ద్వారా స్పందించి, జిల్లా అధికార యంత్రాంగంతో పాటు కూటమి నాయకులను క్షేత్రస్థాయి పరిశీలనకు పంపిన విషయం విదితమే. రాబోయే రోజుల్లో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన స్పష్టంగా ఆదేశించారు. ఈ అత్యవసర సమీక్షా సమావేశంలో ఎంపీడీవో, జలవనరుల శాఖ ఏఈ , రైల్వే, ఆర్ అండ్ బీ అధికారులు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం!

మాజీ ఎంపీ చింతా అనురాధ,



అమలాపురం, జూలై 21: కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం అమలాపురం రూరల్ ఈదరపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతా అనురాధ నేతృత్వంలో, జిల్లా వైయస్ఆర్సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వంగా గిరిజ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా చింతా అనురాధ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, వేధింపులు ఆందోళనకరంగా పెరిగిపోయాయని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, నేరస్తుల్లో చట్టంపై భయం లేకుండా పోయిందని విమర్శించారు. ఇటీవల గుంటూరులో మహిళను వివస్త్రను చేసిన ఘటన రాష్ట్రాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. అయితే ఇది ఒక్క ఘటన మాత్రమే కాదని, కావలి గిరిజన మహిళ ఘటన, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై వచ్చిన లైంగిక ఆరోపణలు, టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వ్యవహారం, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ వీడియో వివాదం, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వ్యవహారం వంటి అనేక ఘటనల్లో ఇప్పటివరకు ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు కనిపించలేదన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా దిశ చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు త్వరితగతిన న్యాయం అందించే వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. మహిళల భద్రతతో పాటు వారి ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రభుత్వం అండగా ఉందనే భరోసా ఉండేదని, ప్రస్తుతం మహిళలు భయం, అభద్రత మధ్య జీవించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే రాష్టంలో మహిళలు పై హత్యలు గాని, హత్యాచారాలు గాని జరిగితే సాయంత్రానికి ఈ భూమి మీద ఎవరూ ఉండరని ప్రగల్భాలు పలికారని ఆయన విమర్శించారు. ఈరోజు రాష్టం లో రోజుకో హత్య... పూటకో హత్య జరుగుతుందన్నారు. అధికార పార్టీ నాయకులకు ఒక న్యాయం, సామాన్య ప్రజలకు మరో న్యాయం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్టంలో రాజ్యాంగ పాలన కాదు, 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలవుతోందనే భావన ప్రజల్లో నెలకొందని, అందుకే నేరస్తుల్లో చట్టంపై భయం లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల భద్రత విషయంలో పూర్తిగా విఫలమయ్యారని, హోంమంత్రి వంగలపూడి అనిత తన బాధ్యతలను నిర్వర్తించడంలో చేతులెత్తేశారని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించలేని అనితకు హోంమంత్రిగా కొనసాగేందుకు నైతిక హక్కు లేదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , పాముల రాజేశ్వరి , గన్నవరపు శ్రీను , జున్నూరి రామారావు , పితాని బాలకృష్ణ, చెల్లుబోయిన శ్రీను , కాశి మునికుమారి , వంగా గిరిజా , సంసాని నాని , విత్తనాల శేఖర్ , కొనుకు గౌతమి , మట్టా శైలజ , గుడపాటి రమాదేవి, రెడ్డి సత్య నాగేంద్రమణి , సుంకర లక్ష్మీ, ఎస్తేరు రాణి , బొక్క వెంకటలక్ష్మీ, కుడుపూడి భాగ్యలక్ష్మీ , నితుపూడి మంగతాయారు , ఆర్. మల్లేశ్వరి , కె.టి. వర్మ, పేరి కామేశ్వరరావు , కొనుకు బాపూజీ , ఇళ్ల శేషారావు , బర్రె సీతారత్నం , రాపాక విజయలక్ష్మీ , గోగు కృష్ణవేణి , వైయస్ఆర్సీపీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.